# తొలి అక్షరం

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

తెలుగు దిన పత్రిక

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 164 పేజీలు - 8 గురువారం 08 మే 2025


## 'ఆపరేషన్ సిందూర్'లో.. పాక్ ఉగ్ర స్థావరాలపై రెండుసార్లు దాడులు

**తొలి అక్షరం/న్యూఢిల్లీ, మే 07:** పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా పాకిస్థాన్‌లోని 9 ఉగ్రవాద శిబిరాలు, శిక్షణ కేంద్రాలను భారత్ ధ్వంసం చేసింది. 'ఆపరేషన్ సిందూర్'తో చేపట్టిన ఈ సైనిక చర్యలో పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలపై రెండేసి సార్లు దాడులు జరిగాయి. భారత వైమానిక దళంతో పాటు, నేవీ, ఆర్మీ కూడా ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నాయి. వైమానిక దళం ఎయిర్ టు ల్యాండ్ క్షిపణులను ప్రయోగించింది. అదే సమయంలో ఆర్మీ కూడా భూమి నుంచి భూమిపైకి ప్రయోగించే క్షిపణులను లాంచ్ చేసింది. దీంతో పాకిస్థాన్‌తోపాటు పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే)లో లక్ష్యంగా చేసుకున్న 9 ఉగ్రవాద కేంద్రాలను ఇలా రెండు రకాల క్షిపణులు ధ్వంసం చేశాయి. 25 మిస్సైల్స్, ప్రధానంగా స్కాల్ప్ క్రూయిజ్ క్షిపణులు, హామర్ అనే ప్రెసిషన్ గైడెడ్ బాంబులను వినియోగించినట్లు తెలుస్తున్నది.



# ఆపరేషన్ సిందూర్‌తో ప్రభుత్వం అప్రమత్తం

- సైన్యానికి మనో ధైర్యం ఇచ్చేలా నేడు ర్యాలీ
- అసతయ ప్రచారాలు చేసే వారిపై కఠిన చర్యలు
- ఆస్పత్రులు, మందుల నిల్వలు, రక్త నిల్వలు సన్నద్ధం చేసుకోండి
- 24గంటలు ప్రజలకు అందుబాటులో ఉండేలా టోల్‌ఫ్రీ నంబర్
- ఉద్యోగులు, అధికారులు, మంత్రుల విదేశీ పర్యటనలు రద్దు
- అధికారులతో అత్యవసర సమావేశంలో ఆదేశించిన సిఎం రేవంత్

**తొలి అక్షరం/హైదరాబాద్,మే7:** 'ఆపరేషన్ సిందూర్' నేపథ్యంలో సైన్యంతో మనమంతా వెన్నంటి ఉన్నామనే సందేశం ఇవ్వాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. బుధవారం ఉదయం అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇలాంటి సమయంలో రాజకీయాలకు తావు లేదన్నారు. అత్యవసర సేవలు అందించే విభాగాల ఉద్యోగుల సెలవులను రద్దు చేస్తున్నట్లు చెప్పారు. ఉద్యోగులు, మంత్రులు, అధికారులందరూ అందుబాటులో ఉండాలన్నారు. మంత్రులు, అధికారులు విదేశీ పర్యటనలు రద్దు చేసుకోవాలని ఆదేశించారు. ఉద్యోగులు, మీడియా, సోషల్ మీడియాలో అనవసర ప్రకటనలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. 24 గంటలూ ప్రజలకు అందుబాటులో ఉండేలా టోల్‌ఫ్రీ నంబర్ సిద్ధం చేయాలని రేవంత్‌రెడ్డి ఆదేశించారు. భారత సైన్యానికి సంఘీభావంగా గురువారం సాయంత్రం 6 గంటలకు ర్యాలీ నిర్వహించనున్నారు. నగరంలోని సెక్రటేరియట్ నుంచి నెక్లెస్ రోడ్ వరకు వివరాలు 2లో



భారత సైనిక పాటవానికి

# సెల్యూట్

- ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా తుదముట్టించాల్సిందే: కెసిఆర్

**తొలి అక్షరం/హైదరాబాద్,మే7:** భారత సైన్యం ప్రదర్శించిన తన సైనిక పాటవానికి ఒక భారతీయుడుగా తాను గర్వపడుతున్నాని బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పేర్కొన్నారు. ఉగ్రవాదం, ఉన్మాదం ఏరూపంలో ఉన్నా.. ఏ దేశంలో వున్నా.. ప్రపంచ వివరాలు 2లో

## ఓ వైపు ఆపరేషన్ సింధూర్ మరోవైపు దేశవ్యాప్తంగా మాక్ డ్రిల్



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,మే 07:** పహల్గాం ఉగ్రదాడితో భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు భగ్గుమంటున్న వేళ... 'ఆపరేషన్ సిందూర్'పేరిట భారత్ మెరుపు దాడులతో గట్టి సమాధానం ఇచ్చింది. అది జీర్ణించుకోలేని పాకిస్థాన్ తామూ దాడులు చేస్తామని ప్రేలాపనలు పేలుతోంది. మరోవైపు దేశవ్యాప్తంగా మాక్ డ్రిల్ నిర్వహించారు. ఈ సంక్షోభ సమయంలో పౌరులు ప్రాణాలు ఎలా కాపాడుకోవాలో అన్న అంశంపై అవగాహన కల్పించాలని కేంద్రహోం శాఖ నిర్ణయించింది. దానిలో భాగంగా దేశవ్యాప్తంగా సాయంత్రం నాలుగు గంటలకు మాక్ డ్రిల్స్ ప్రారంభమయ్యాయి. ఈ మాక్ డ్రిల్స్‌లో పాల్గొనాలని ఆయా జిల్లా అధికార యంత్రాంగాలు, సివిల్ డిఫెన్స్ వార్డెన్లు, వాలంటీర్లు, హోమ్‌గార్డ్స్, ఎన్‌సీసీ కోర్, ఎన్ఎస్ఎస్, నెహ్రూయువ కేంద్ర సంఘటన్, కాలేజ్‌లు, స్కూల్ విద్యార్థులకు ఇప్పటికే కేంద్రం పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే.దేశవ్యాప్తంగా 244 జిల్లాల్లోని 259 లొకేషన్లలో మాక్ డ్రిల్స్ నిర్వహించారు. దాదాపు 50 సంవత్సరాల తర్వాత దేశ వ్యాప్తంగా మాక్ డ్రిల్స్ చేపట్టడం గమనార్హం. కార్గిల్ యుద్ధ సమయంలో అవి సరిహద్దు జమ్మూకశ్మీర్, పంజాబ్, రాజస్థాన్ వంటి సరిహద్దు రాష్ట్రాలకే పరిమితం అయ్యాయి. ఈ సారి మాత్రం దేశవ్యాప్తంగా కీలక ప్రదేశాల్లో వీటిని నిర్వహిస్తున్నారు. శత్రు యుద్ధ విమానాలు, క్షిపణులు, డ్రోన్లు దూసుకొస్తున్న వేళ ప్రజల సన్నద్ధత కోసం వీటిని నిర్వహిస్తున్నారు. ఇందులో సైరన్ అత్యంత కీలకమైంది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో సైరన్ మోతలు వినిపించాయి.

# ఆపరేషన్ సింధూర్ మనందరికీ గర్వకారణం

- పహల్గామ్‌కు భారత్ ప్రతీకార దాడి
- కేబినేట్ సమావేశంలో ప్రధాని మోడీ వివరణ






**తొలి అక్షరం/న్యూఢిల్లీ, మే 07:** పహల్గాం ఉగ్రదాడికి భారత్ ప్రతీకార దాడులు చేసింది. దీనికి సంబంధించి బుధవారం క్యాబినెట్ సమావేశం జరిగింది. ఈ దాడి గురించి ప్రధాని మోడీ సభ్యులకు వివరించారు. ఇది మనందరికీ గర్వకారణమైన క్షణమని ఆయన హర్షం వ్యక్తం చేసినట్లు- తెలుస్తోంది. భద్రతాబలగాలు చేసిన కచ్చితమై దాడిగా 'ఆపరేషన్ సిందూర్'ను అభివర్ణించారని సమాచారం. పీఓకేలో ఐదు, పాక్‌లో నాలుగు ఉగ్రశిబిరాలను ఎలా లక్ష్యంగా చేసుకున్నారో ప్రధాని వారికి చెప్పారు. ఏప్రిల్ 22న జరిగిన పహల్గాం ఉగ్రదాడి తర్వాత దేశ ప్రజల్లో ఆగ్రహావేశాలు వ్యక్తమయ్యాయి. ఆ క్లిష్ట సమయంలో ప్రధాని మోదీ దేశాన్ని నడిపిన తీరును సభ్యులు కొనియాడారని తెలుస్తోంది. ఈ క్యాబినెట్ మీట్ తర్వాత వివరాలు 2లో



దేశవ్యాప్తంగా 18 విమానాశ్రయాల

# మూసివేత

- ఈ నెల 10 వరకు విమాన రాకపోకలపై నిషేధం
- విమానాలను రద్దు చేసిన పలు విమానయాన సంస్థలు

**తొలి అక్షరం/న్యూఢిల్లీ, మే 07:** పహల్గాం ఉగ్రదాడికి భారత్ గట్టిగా ప్రతీకారం తీర్చుకుంది. ఆపరేషన్ సిందూర్ పేరుతో పాకిస్థాన్, పీఓకేలోని 9 ఉగ్ర స్థావరాలపై మెరుపు దాడులకు పాల్పడింది. ఈ పరిణామాల నేపథ్యంలో భారత గగనతలంలో కొంత మేర కేంద్రం ఆంక్షలు విధించింది. దీంతో ఇప్పటికే అనేక విమాన సర్వీసులు వివరాలు 2లో

# ఏడాదిలో 57వేల ప్రభుత్వోద్యోగాలిచ్చాం

- హామీలను నెరవేర్చేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తుంటే... మాపై విమర్శలా..?
- దశల వారీగా అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు
- ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా సర్కారు బడులు
- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



**తొలి అక్షరం/హైదరాబాద్,మే7:** దేశంలో ఏడాది వ్యవధిలోనే 57వేల ప్రభుత్వ ఉద్యోగాలిచ్చిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వానికే దక్కిందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. రాబోయే రోజుల్లోనూ ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తామన్నారు. బుధవారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం కొత్తూర్ లో "నాట్కో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల" నూతన భవనాన్ని ప్రారంభించి.. మాట్లాడారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ తరగతి వివరాలు 2లో



# పాక్‌పై దాడులతో దేశం గర్విస్తోంది

- హైదరాబాద్ ప్రజలకు ఎలాంటి భయం అవసరం లేదు
- ప్రకటన విడుదల చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్

**తొలి అక్షరం/హైదరాబాద్,మే7:** ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావడంతో దేశవ్యాప్తంగా గర్వభావాలు వ్యక్తమవుతున్నాయి. హైదరాబాద్ ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ ఓ ప్రకటన విడుదల చేశారు. 'జై హింద్!' అంటూ ప్రారంభించిన ఆయన ప్రకటనలో, వివరాలు 2లో

# దేశంలో భయానక పరిస్థితులు లేవు

- ప్రజలు అప్రమత్తంగా ఉంటే చాలు
- నగర పోలీస్ కమిషనర్ సివి ఆనంద్



**తొలి అక్షరం/హైదరాబాద్,మే7:** దేశంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులపై ప్రజలు భయపడవద్దని హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ సూచించారు. ప్రజలు ఫేక్ వార్తలను నమ్మి భయపడవద్దని అన్నారు. పాకిస్థాన్‌తో తీవ్ర ఉద్రిక్త వివరాలు 2లో

## భారత సైనిక పాటవానికి సెల్యూట్

(మొదటి పేజీ తరువాయి)

మానవాళికి నష్టం కలిగించేదే తప్ప లాభం చేకూర్చేదికాదు. ఉగ్రవాదం అంతం కావాల్సిందే అని కేసీఆర్ స్పష్టం చేశారు. ఈ విషయంలో పాజిటివ్‌గా ఆలోచించే ప్రపంచ శక్తులన్నీ ఏకమై, ఉగ్రవాదాన్ని అంతమొందిస్తేనే శాంతి సామరస్యాలు నెలకొంటాయి. భారత సైన్యం ఎంత విరోచితంగా దాడులు చేసిందో అంతే అప్రమత్తంగా వుండి దేశరక్షణలో మేమెవరికి తీసిపోము అన్నట్టు-గా వారికి శక్తి సామర్థ్యాలుండాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నాను అని కేసీఆర్ పేర్కొన్నారు.

## ఉగ్రవాద శిబిరాలను తుదముట్టించాలి

### - ఆపరేషన్ సిందూర్‌ను స్వాగతించిన ఓవైసీ

**తొలి అక్షరం/హైదరాబాద్,మే7:** పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో ఉన్న ఉగ్రస్థావరాలను లక్ష్యంగా చేసుకుని భారత సైన్యం ఆపరేషన్ సిందూర్ పేరుతో మెరుపుదాడులు చేయడాన్ని ఎంఐఎం అధినేత, ఎంపి అసదుద్దీన్ ఓవైసీ స్వాగతించారు. ఉగ్రవాద శిబిరాలను తుదముట్టించేందుకు మరిన్ని దాడులుచేయాలన్నారు. సిందూర్‌పై ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ సానుకూలంగా స్పందిం చారు. పాకిస్తాన్‌లోని ఉగ్రవాద స్థావరాలపై భారత రక్షణ బలగాలు చేసిన దాడులను తాను స్వాగతిస్తున్నానని అసదుద్దీన్ ఒవైసీ తెలిపారు. పాకిస్తాన్ ఉగ్రవాదులపై ఇంకా కఠినమైన చర్య లు తీసుకోవాలన్నారు. పాకిస్తాన్ ఉగ్రవాద మౌలిక సదు పాయాలను పూర్తిగా నాశనం చేయాలని చెప్పారు. జై హింద్.. ఆపరేషన్ సిందూర్ అని అసదుద్దీన్ ఒవైసీ పూర్తి మద్దతు పలికారు.

## దేశవ్యాప్తంగా 18 విమానాశ్రయాల మూసివేత

(మొదటి పేజీ తరువాయి)

రద్దయ్యాయి. బుధవారం ఉదయం నుంచి దేశవ్యాప్తంగా 18 విమానాశ్రయాలను తాత్కాలికంగా మూసివేశారు. శ్రీనగర్, లేహ్, అమృత్‌సర్, చండీగఢ్ సహా పలు ఎయిర్‌పోర్టుల్లో రాకపోకలు నిలిచి పోయాయి. ఈ నెల పదివారకు ఆయా విమానాశ్రయాల నుంచి రాకపోకలను నిషేధించారు. అలాగే విమానసర్వీసులను రద్దుచేశారు. ఈ క్రమంలోనే ప్రముఖ విమానాయాన సంస్థ ఇండిగో కీలక ప్రకటన చేసింది. మే 10వ తేదీ వరకు 165కు పైగా విమానాలను రద్దు చేస్తున్నట్లు- ప్రకటించింది. గగనతలంపై ఆంక్షల నేపథ్యంలో అమృత్‌సర్, బికనేర్, చండీగఢ్, ధర్మశాల, గ్వాలియర్, జమ్మూ, జోధ్‌పూర్, కిషన్‌గఢ్, లేహ్, రాజ్‌కోట్, శ్రీనగర్ సహా పలు ఎయిర్‌పోర్టుల నుంచి మే 10వ తేదీ ఉదయం 5.30 గంటల వరకు 165కి పైగా విమాన సర్వీసులను రద్దు చేస్తున్నామని ఇండిగో ఓ ప్రకటనలో వెల్లడించింది. ప్రయాణికులు ఎప్పటి కప్పుడు అప్‌డేట్‌లను చూసుకోవాలని తెలిపింది. ఆయా విమాన ప్రయాణికులు రీషెడ్యూల్ లేదా టికెట్ క్యాన్సిల్ చేసుకునే సదుపాయం కల్పిస్తున్నట్లు- వెల్లడించింది. ఇందుకు ఎలాంటి అదనపు ఛార్జీలు లేవని, క్యాన్సిల్ చేసుకుంటే పూర్తి రీఫండ్ కూడా ఇస్తామని పేర్కొంది.ఎయిర్‌ఇండియా కూడా ఇదే విధమైన ప్రకటన చేసింది. మే 10వ తేదీ ఉదయం వరకు శ్రీనగర్, జమ్మూ, లేహ్, జోధ్‌పూర్, అమృత్‌సర్, భుజ్, జామ్‌నగర్, రాజ్‌కోట్, చండీగఢ్ ఎయిర్‌పోర్టులకు తమ విమానాల రాకపోకలను నిలిపివేస్తున్నట్లు- వెల్లడించింది. ప్రయాణికులకు వన్-టైమ్ రీషెడ్యూల్ ఛార్జీల మినహాయింపు కల్పించింది. లేదా పూర్తి రీఫండ్ ఇస్తామని తెలిపింది. స్పైస్‌జెట్, ఎయిర్‌ఇండియా ఎక్స్‌ప్రెస్, ఆకాశ ఎయిర్ విమనాలు కూడా రద్దయ్యాయి.

## దేశంలో భయానక పరిస్థితులు లేవు

(మొదటి పేజీ తరువాయి)

పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో ఆపరేషన్ అభ్యాస్ పేరుతో హైదరాబాద్‌లో నాలుగు ప్రాంతాల్లో మాక్ డ్రిల్ నిర్వహించారు. హైదరాబాద్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి ఈ మాక్‌డ్రిల్‌ను సీవీ ఆనంద్ పర్యవేక్షించారు. మాక్ డ్రిల్ అనంతరం సీపీ సీవీ ఆనంద్ మీడియాతో మాట్లాడారు. కేంద్రం ఆదేశాల మేరకు ఆపరేషన్ అభ్యాస్ పేరుతో మాక్‌డ్రిల్ నిర్వహించామని సీవీ ఆనంద్ తెలిపారు. రెండు నిమిషాల పాటు- సైరన్ మోగించి అప్రమత్తం చేశామని పేర్కొన్నారు. నాలుగు ప్రాంతాల్లో వైమానిక దాడులు జరిగినట్లుగా మాక్‌డ్రిల్ చేశామని చెప్పారు. దాడులు జరిగితే తీసుకునే చర్యలు చేసి చూపించామని అన్నారు. క్షతగ్రాతులను తరలించే విధానంపై మాక్‌డ్రిల్ నిర్వహించామని తెలిపారు. అగ్నిమాపక, వైద్య సిబ్బంది చేపట్టే చర్యలపై మాక్‌డ్రిల్ నిర్వహించామని అన్నారు. ప్రస్తుత పరిస్థితులపై ప్రజలు భయపడవద్దని సూచించారు. అత్యవసర పరిస్థితులపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకే ఈ మాక్‌డ్రిల్ చేపట్టామని తెలిపారు. జరిగిన లోపాలను సమీక్షించుకుని మరింత మెరుగ్గా చేస్తామని స్పష్టం చేశారు. ప్రజలు ఫేక్ వార్తలను నమ్మి భయపడొద్దని సూచించారు.



## ఆపరేషన్ సిందూర్‌తో ప్రభుత్వం అప్రమత్తం

(మొదటి పేజీ తరువాయి)

ఇది కొనసాగనుంది. సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు, ఇతర నేతలు పాల్గొననున్నారు. ఇండియన్ ఆర్మీ పాకిస్తాన్ ఉగ్ర స్థావరాలపై ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. ఈ నేపథ్యంలో కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యవసర సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, డీజీపీ జితేందర్,హోం సెక్రటరీ రవి గుప్తా, ఆర్మీ, పోలీస్, డిజాస్టర్ మేనేజ్‌మెంట్, ఇతర సంబంధిత విభాగాల ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రజల రక్షణకు సంబంధించి అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు.భారత సైన్యానికి సంఘీభావంగా గురువారం సాయంత్రం 6 గంటలకు ర్యాలీ నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. సెక్రటేరియట్ నుంచి నెక్లెస్ రోడ్ వరకు ర్యాలీ చేపట్టనున్నారు. ఈ ర్యాలీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు,ఇతర నేతలు పాల్గొననున్నారు. విదేశీ పర్యటనలు రద్దు చేసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. పాకిస్థాన్, బంగ్లాదేశ్ వంటి దేశాల నుంచి అనధికారికంగా నివసిస్తున్న వారిని తక్షణమే అదుపులోకి తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సమాచార వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. శాంతి భద్రతలకు భంగం కలిగించే వారిపైన కఠినంగా వ్యవహరించాలని అన్నారు. బ్లడ్ బ్యాంకుల్లో రక్తనిల్వలు సిద్ధం చేసుకోవాలని చెప్పారు. అత్యవసర మెడిసిన్ సిద్ధం చేసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. ప్రైవేటు- ఆస్పత్రుల్లో బెడ్‌ల అందుబాటుపైన ఎప్పటికప్పుడు సమాచారం తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. రెడ్ క్రాస్ సమన్వయం చేసుకోవాలని అన్నారు. ఆహార నిల్వలు తగినంత ఉండేలా చూడాలని తెలిపారు. సైబర్ సెక్యూరిటీ మీద అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. ఫేక్ న్యూస్ ప్రచారం చేసే వారిపైన ఉక్కు పాదం మోపాలని హెచ్చరించారు. ఫేక్ న్యూస్ వల్ల ప్రజల్లో మరింత ఆందోళన పెరిగే అవకాశం ఉందని అన్నారు. ఫేక్ న్యూస్‌ను అరికట్టడానికి ప్రత్యేక సెల్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. రాజధానిలోని మూడు కమిషనరేట్ల పరిధిలో సీసీ కెమెరాలను కమాండ్ కంట్రోల్ రూంకి అనుసంధానం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. అన్ని జిల్లా కేంద్రాలతో పాటు- సున్నిత ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండటంతో పాటు- భద్రతను పెంచాలని సూచించారు. హైదరాబాద్‌లోని అన్ని విదేశీ రాయబార కార్యాలయాల దగ్గర భద్రతను పెంచాలని ఆదేశించారు. ఐటీ- సంస్థల దగ్గర భద్రతను పెంచాలని అన్నారు. హైదరాబాద్ నగరంలో పోలీసులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. అవసరమైతే పీస్ కమిటీలతో మాట్లాడాలని సూచించారు. రౌడీషీటర్లపైన, పాత నేరస్తుల పట్ల పోలీస్ శాఖ అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు.

## ఆపరేషన్ సింధూర్ మనందరికీ గర్వకారణం

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మును మోదీ కలిశారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత తొలిసారి వీరు సమావేశం అయ్యారు. దీంతో ఈ భేటీకి ప్రాధాన్యం ఏర్పడింది. ఇదిలా ఉంటే.. 'ఆపరేషన్ సిందూర్'ను ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రత్యక్షంగా పర్యవేక్షించిన సంగతి తెలిసిందే. ఇక, ఉగ్రవాద శిబిరాలపై దాడులను భారత ఉన్నతాధికారులు ప్రపంచ దేశాలకు వివరించారు. పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలపై దాడులు చేసినట్టు- అమెరికా, రష్యా, యూకే, సౌదీ అరేబియా, యూఏఈకి సమాచారం అందించారు. మెరుపు దాడులపై వాషింగ్టన్ డీసీలోని భారత ఎంబసీ ప్రకటన విడుదల చేసింది. పాక్ పౌరులు, ఆర్థిక, సైనిక స్థావరాలపై దాడి చేయలేదని స్పష్టం చేసింది. ఈమేరకు అమెరికా విదేశాంగ కార్యదర్శితో .. జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దభోల్ మాట్లాడారు.ఏప్రిల్ 22న పహల్గాంలోని బైసరన్ లోయలో సేదదీరుతున్న పర్యాటకులను ఉగ్రవాదులు లక్ష్యంగా చేసుకున్నారు. ముఖ్యంగా జంటల్లో పురుషులను వేరు చేసి.. వారిని మతం అడిగి మరీ కాల్చి చంపారు. ఉగ్రమూక టార్గెట్ చేసిన జంటల్లో అప్పటికి ఆరు రోజుల క్రితమే పె÷-ళ్లైన నవవధూవరులు వినయ్ నర్వాల్, హిమాన్షి ఉన్నారు. -టె-ర్రరిస్టులు వినయ్‌ను హత్య చేయగా.. అతడి మృతదేహం వద్ద గుండెలవిసేలా రోదిస్తున్న హిమాన్షి చిత్రం దేశం మొత్తాన్ని కుదిపేసింది. వినయ్ నేవీ అధికారి కూడా. ఈ ఉగ్ర దాడిలో భర్తలను కోల్పోయిన మహిళల ప్రతీకారానికి చిహ్నంగా దీనిని చూడొచ్చు. యోధులకు పెట్టే వీరతిలకం అనే అర్థం కూడా దీనిలో ఉంది.

## పాక్‌పై దాడులతో దేశం గర్విస్తోంది

(మొదటి పేజీ తరువాయి)

సాయుధ దళాల విజయంపై ప్రశంసల జల్లు కురిపించారు. దేశ సరిహద్దుల్లో సైన్యం చూపిన ధైర్యాన్ని చూసి గర్విస్తున్నామని పేర్కొన్నారు. హైదరాబాద్ నగర ప్రజలకు ఎలాంటి భయం అవసరం లేదని, నగరంలోని పరిస్థితులు పూర్తిగా అదుపులో ఉన్నాయని మంత్రి భరోసా ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల భద్రత చర్యలు చేపడుతోందని వెల్లడించారు. ఎక్కడైనా అనుమానాస్పదంగా ఏదైనా కనిపించినా, వెంటనే సమీప పోలీస్ అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు. భారతదేశం అంతర్భాగంలో కానీ, సరిహద్దుల్లో కానీ మనం ఎప్పుడూ గెలవాలని, ఎప్పుడూ ధైర్యంగా ఉండాలని, ఎవరికీ తలవంచాల్సిన అవసరం లేదని మంత్రి స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకునే భద్రతా చర్యలకు తెలంగాణ ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని ప్రకటించారు. అంతర్గత భద్రత విషయంలో కేంద్రం కఠినంగా వ్యవహరించాలని కాంగ్రెస్ తీర్మానించినట్లు- తెలిపారు. హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్, కలెక్టర్ ఇతర ఉన్నతాధికారులతో తరచూ సమీక్షలు నిర్వహిస్తున్నామని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని స్పష్టం చేశారు. చివరగా, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పదంగా ఏదైనా కనిపించినా వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు.

## హైదరాబాద్‌లో విజయవంతంగా మాక్ డ్రిల్

- సైరన్ మోగడంతో పలుచోట్ల ప్రజల అప్రమత్తం



**తొలి అక్షరం/హైదరాబాద్,మే7:** పాకిస్తాన్ తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు హైదరాబాద్‌లో పోలీసుశాఖ ఆధ్వర్యంలో ఆపరేషన్ అభ్యాస్ పేరుతో మాక్‌డ్రిల్ నిర్వహించారు. మాక్ డ్రిల్ సాయంత్రం 4 గంటలకు మొదలైంది. మొదట నగరంలో పలుచోట్ల సైరన్లు మోగాయి. హైదరాబాద్ నగరంలో పలుచోట్ల సైరన్లు మోగాయి. ప్రధాన కూడళ్ళు, అపార్ట్‌మెంట్ల వద్ద సైరన్లు మోగించారు. అత్యవసర పరిస్థితుల్లో వ్యవహరించాల్సిన విధానంపై అవగాహన కోసం మాక్‌డ్రిల్ నిర్వహించారు. ప్రజలు, సహాయక సిబ్బంది వ్యవహరించాల్సిన విధానంపై అవగాహన కల్పించేందుకు పోలీసుల మాక్‌డ్రిల్ నిర్వహించారు. హైదరాబాద్‌లో నాలుగు ప్రాంతాల్లో సివిల్ మాక్ డ్రిల్ నిర్వహణ జరిగింది. నానల్‌నగర్, కంచన్‌బాగ్, సికింద్రాబాద్, ఈసీఐఎల్ ఎన్ఎఫ్‌సీ ప్రాంతాల్లో మాక్ డ్రిల్ నిర్వహించారు. సివిల్ మాక్‌డ్రిల్‌లో పాల్గొన్న ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది, రక్షణశాఖ, అగ్నిమాపకశాఖ సిబ్బంది పాల్గొన్నారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి ఉన్నతాధికారులు పర్యవేక్షించారు. సికింద్రాబాద్, గోల్కొండ, కంచన్ బాగ్ డీఆర్ డీఓ, మౌలాలి ఎన్ఎఫ్‌సా÷ఖలో అధికారులు మాక్ డ్రిల్ జరగ్గా.. వైమానిక దాడి జరిగితే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆపరేషన్ అభ్యాస్ పేరుతో 12 సివిల్ డిఫెన్స్ సర్వీసెస్ అధికారులు అవగాహన కల్పించారు. దాదాపు అరగంట పాటు- ఈ కార్యక్రమం కొనసాగింది.

## కర్రెగుట్టల్లో ఎదురు కాల్పులు

- 26మంది మావోయిస్టుల హతం

**తొలి అక్షరం/రాయపూర్,మే7:** తెలంగాణ- ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లోని కర్రెగుట్టల్లో బుధవారం ఉదయం భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య భీకర ఎదురు కాల్పులు జరిగాయి. ఈ ఘటనలో 26 మంది మావోయిస్టులు మృతి చెందారని అధికార వర్గాలు వెల్లడించాయి. ఘటనా స్థలంలో కాల్పులు కొనసాగుతున్నాయి.మృతుల సంఖ్య మరింతగా పెరిగే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ఈ ఆపరేషన్‌ను డీఆర్జీ, కోబ్రా, సీఆర్పీఎఫ్, ఎస్టీఎఫ్, బస్తర్ ఫైటర్స్, సీఏఎఫ్ బలగాలు సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. దీన్ని ఏడీజీ వివేకానంద సిన్హా పర్యవేక్షిస్తున్నారు. సీఆర్పీఎఫ్ ఐజీ రాకేశ్ అగర్వాల్, బస్తర్ రేంజ్ ఐజీ పి.సుందరరాజ్ ఎప్పటికప్పుడు ఆపరేషన్‌పై ఆరా తీస్తున్నారు. మరోవైపు, ఏపీలోని అల్లూరి జిల్లా వై.రామవరం, జీకేవీధి మండలాల సరిహద్దుల్లో భద్రతాబలగాలు, మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ ఘటనలో నలుగురు మావోయిస్టులు మృతి చెందారు. ఈ క్రమంలోనే రెండు ఏకే-47లను బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. ఘటనాస్థలంలో ఇరుపక్షాల మధ్య కాల్పులు కొనసాగుతున్నాయి.

## ఏడాదిలో 57వేల ప్రభుత్వోద్యోగాలిచ్చాం

(మొదటి పేజీ తరువాయి)

గదులను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థ ప్రమాణాలను పెంచేందుకు ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా పని చేస్తుందన్నారు. ఈ ప్రక్రియలో నిపుణులను భాగస్వామ్యం చేస్తున్నామన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా సర్కారు బడుల్లో చదివే విద్యార్థులను తీర్చిదిద్దుతామన్నారు. ఏఐ లాంటి ఎమర్జింగ్ టెక్నాలజీస్ ను కరిక్యులంలో భాగం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రుల్లో భరోసా కల్పించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు.ప్రభుత్వ ఉపాధ్యాయులకు ఎప్పటి నుంచో పెండింగ్ లో ఉన్న పదోన్నతులను కల్పించామన్నారు. పాఠశాలల నిర్వహణ కోసం ప్రత్యేకంగా అమ్మ కమిటీలు ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తుంటే ప్రతిపక్షాలు కావాలనే పనిగట్టుకొని ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నాయన్నారు. పదేళ్లుగా పేదలకు ఇళ్లు ఇవ్వకుండా బీఆర్ఎస్ కాలం వెళ్లదీసి... ఇప్పుడు మాపై విమర్శలు చేయడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. ఇది ప్రజల కోసం పని చేసే ప్రభుత్వమని, దశల వారీగా అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు కేటాయిస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో షాద్ నగర్ ఎమ్మెల్యే కె.శంకరయ్య, నాట్కో సంస్థ ప్రతినిధులు లక్ష్మినారాయణ, పీఎస్ఆర్ కే ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణా నీటి అక్రమ వాడకాలకు చెక్

- పలుచోట్ల టెలీమెట్రీ ఏర్పాటు చేయాలి
- పోలవరం బ్యాక్ వాటర్ ముప్పు తప్పించాలి
- కేంద్ర జల సంఘాన్ని కోరిన మంత్రి ఉత్తమ్

**తొలి అక్షరం/న్యూఢిల్లీ, మే 07:** కృష్ణా నది నుంచి ఎపి అక్రమంగా నీటిని తరలించకుండా నియంత్రణ అవసరమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ మేరకు నదిపై వివిధ ప్రదేశాల్లో టెలిమెట్రీ పరికరాలను ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని కోరారు. అలాగే, పోలవరం బ్యాక్ వాటర్ వల్ల ముంపు ప్రమాదం ఉందని పేర్కొంటూ రిటెన్షన్ వాల్ నిర్మాణం చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు కేంద్ర జల సంఘం ఛైర్మన్ అతుల్ జైన్ తో తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఢిల్లీలో బుధవారం భేటీ అయ్యారు. వివిధ ప్రాజెక్టులతో పాటు అనేక అంశాలను చర్చించారు. మేడిగడ్డ, సమ్మక్క సారక్క, పాలమూరు-రంగా రెడ్డి ప్రాజెక్టులపై వీరిద్దరి మధ్య చర్చ జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు. మేడిగడ్డ డ్యామ్ కూలిపోవడం పై జాతీయ డామ్ సంరక్షణ సంస్థ నివేదిక ఇచ్చిన నేపథ్యంలో తదుపరి కార్యాచరణ పై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చ జరిగింది. అనంతరం సమావేశ వివరాలను ఉత్తమ్ వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఢిల్లీలో కేంద్ర జల సంఘం ఛైర్మన్ అతుల్ జైతో కీలక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మేడిగడ్డ, సమ్మక్క సారక్క, పాలమూరు-రంగారెడ్డి వంటి ప్రధాన ప్రాజెక్టులపై చర్చ జరిగింది. రాష్ట్ర నీటిపారుదల శాఖకు చెందిన ఉన్నతాధికారులు కూడా ఈ సమావేశానికి హాజరయ్యారు. ఇక మేడిగడ్డ డ్యామ్ కూలిపోవడంపై జాతీయ డ్యామ్ సంరక్షణ సంస్థ ఇప్పటికే నివేదికను సమర్పించింది. ఈ నివేదికలో మేడిగడ్డ డిజైన్, ఆపరేషన్‌లో లోపాలున్నాయని స్పష్టం చేశారు. దీనిపై స్పందించిన మంత్రి ఉత్తమ్ కుమార్.. ప్రజాధనాన్ని దుర్వినియోగం కాకుండా, ప్రాజెక్ట్ పునరుద్ధరణకు సరైన మార్గాలను అన్వేషిస్తున్నాం అని పేర్కొన్నారు. డీపీఆర్‌లో చూపిన స్థలం ఒకటి కాగా, అసలు నిర్మాణం వేరే ప్రాంతంలో జరిగిందని ఆయన విమర్శించారు. మేడిగడ్డ, సుందిళ్ల బ్యారేజీల విషయంలో కేంద్ర జల సంఘంతో సంప్రదింపులు కొనసాగించాల్సిన అవసరం ఉందని ఎన్డీఎస్సీ సూచించిందని చెప్పారు.అలాగే నూతన నిర్మాణాలు, కేటాయింపులపై ఆయన చర్చించారు. ఇందులో భాగంగా మేడిగడ్డ, సుందిళ్ల బ్యారేజీలను పునరుద్ధరించాలా లేదా అనే అంశంపై తుది నిర్ణయం తీసుకోలేదని మంత్రి తెలిపారు. అలాగే తుమ్మిడి హట్టి వద్ద కొత్త ప్రాజెక్టును నిర్మించనున్నట్లు- వెల్లడించారు. ఇంకా సమ్మక్క సారక్క ప్రాజెక్టుకు 44 టీ-ఎంసిల నీటిని త్వరితగతిన కేటాయించాలని కోరారు. వీటితోపాటు- పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు మొత్తం 90 టీ-ఎంసిలు అవసరమని, తక్షణమే 45 టీఎంసులను ముందుగా కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.



# భారత సైన్యం,, ఆపరేషన్ సింధూర్‌కు జాతీయ పతాకంతో సిపిఐ సంఘీభావం

- భారత సైన్యానికి రెడ్ సెల్యూట్ • పహల్గాం అమరులకు లాల్ సలాం
- దేశ సమగ్రత సమైక్యతే ప్రధానం • జై జవాన్ జై భారత్ జై ఇండియా
- ఉగ్రవాదంను అంతమొందించాలి: సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయ సారధి పిలుపు




**తొలి అక్షరం/మహబూబా బాద్ జిల్లా బ్యూరో మే 7:** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో భారత సైన్యం ఆపరేషన్ సింధూర్ కు జాతీయ పతాకంతో సిపిఐ సంఘీభావం తెలుపుతూ మూడు కోట్ల సెంటర్లో నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయసారథి మాట్లాడుతూ జై జవాన్ జై భారత్ జై ఇండియా భారత సైన్యానికి రెడ్ సెల్యూట్ అన్నారు దేశ సమగ్రత సమైక్యతే ప్రధానంగా సైనికులు ముందుకు పోవాలన్నారు ఆపరేషన్ సింధూర్ ను సిపిఐ స్వాగతిస్తుందన్నారు. పాకిస్తాన్ ప్రజలపై భారత్ దాడి చేయలేదని పాకిస్తాన్ లో ఉన్న ఉగ్రవాదుల ఇండియా ఇస్తావురాలపై దాడి చేసిందన్నారు,, పాకిస్తాన్ ఉగ్రవాదులను పెంచి పోషించడం వల్లనే ఈ దుస్థితి వచ్చిందని ఈ సమయంలో ప్రజలందరూ శాంతియుతంగా ఉండాలని పిలుపునిచ్చారు,, ఉగ్రవాదాన్ని అంతమొందించాలని పిలుపునిచ్చారు. దేశంలో 140 కోట్ల మంది ప్రజలు కులమతాలకు తావు లేకుండా కలిసికట్టుగా ఉగ్రవాదంపై పోరాడాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పహల్గాం మృతులకు నివాళులు అర్పించడం జరిగిందన్నారు భారతదేశం గొప్ప ప్రజాస్వామిక దేశమని ఈ సమయంలో భారతీయులంతా ఒక్కటే అని చాటుతామన్నారు. పాకిస్తాన్ ఇప్పటికైనా పెంచి పోషిస్తున్న ఉగ్రవాదాన్ని తుద ముట్టించాలన్నారు, పాకిస్తాన్ తో భారత్ యుద్ధం చేయడం లేదని ఉగ్రవాదంపై భారత్ యుద్ధం చేస్తుందని దానికి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మద్దతుగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సార్ రెడ్డి, పెరుగు కుమార్, చింతకుంట్ల వెంకన్న, కట్లోజు పాండురంగ చారి, వరిపల్లి వెంకన్న, వెలుగు శ్రావణ్, , బానోతు లింగ్యా నాయక్, ఆబోతు అశోక్, వంకాయలపాటి చిరంజీవి, మంద శంకర్, తండ సతీష్, సిలువేరు వికాస్, గార రవిచంద్ర, బోస్, నాంచారి దాసు, గాదం శ్యాం ప్రసాద్ యాదవ్, డి రమేష్, శ్రీనివాస్, జి రమేష్ జూలకంటి వేణు, నరేష్ పాల్గొన్నారు.

# శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి వేడుకలు



**తొలి అక్షరం/మహబూబాబాద్ మే 7:** మహబూబాబాద్ పట్టణ కేంద్రంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి జయంతిని పురస్కరించుకుని ఘనంగా నిర్వహించినారు. స్వస్తిశ్రీ వైశాఖ శుద్ధ దశమి రోజున వాసవి దేవి జన్మించిన సందర్భంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఉదయం తాటిపాముల నరసింహమూర్తి, దుర్గాప్రసాద్, కౌశిక్, నాని ఆధ్వర్యంలో అమ్మవారికి గంగాజలం, ఆవుపాలు, గంధం, సింధూరం, కొబ్బరి నీళ్లతో, ఆవు నెయ్యితో దేవాలయంలోని అమ్మవారికి ఉత్సవ విగ్రహానికి అభిషేకాలు నిర్వహించినారు. అనంతరం భక్తులు ఈ అభిషేకాల్లో పాల్గొన్న దేవాలయంలోని అమ్మవారికి ప్రత్యేక అలంకరణలు చేయగా తదనంతరం భక్తులకు అర్చనలు నిర్వహించినారు. దేవాలయంలో అమ్మవారి జండా ఆవిష్కరణ చోడవరపు మోహన్ రావు ఎగరవేసినారు 11 గంటలకు మహిళలకు కుంకుమ పూజలు నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో సుమారు మహిళలు 500 మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమం అనంతరం సామూహిక భోజనాలు నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో చౌడవరపు ప్రమోద్, ఇమ్మడి రవి, సోమా రత్న శేఖర్, చంద్రుడు, వేమిశెట్టి కిషోర్, పల్లె పోతుల లక్ష్మీనారాయణ, వేమిశెట్టి ఏకాంబరం, జంగాల విజయ్, సదా శివుడు, ఈగ శీను, మాలే యోగేశ్వర్ రావు, నాళ్ళ వేణుగోపాల్ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.






# 269 కోట్ల రూపాయలతో బునాది గాని కాలువ పునరుద్ధరీకరణ

- ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే8:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి 269కోట్ల రూపాయలతో బునాదిగానీ కాలువ పునరుద్ధరీ కరణ పనులనులకు సంబంధించి ఇరిగేషన్, రెవిన్యూ, అధికారులతో కాలువను బుధవారం రోజున పరిశీలించినారు. ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డితోపాటుగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కసిరెడ్డి నారాయణరెడ్డి ,గోలి పింగల్ రెడ్డి , పంజాల రామాంజనేయులు గౌడ్ , మండల పార్టీ అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి కాల్వను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు రేఖ బాబు, పిఎసిఎస్ వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్, మాజీ మున్సిపల్ అధ్యక్షులు పోతంశెట్టి వెంకటేశ్వర్లు, మాజీ జెడ్పిటిసి సంధిగారి బసవయ్య, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు,కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు, కార్యకర్తలు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# మావోయిస్టులతో కేంద్రం శాంతి చర్చలు జరపాలి

- ఆపరేషన్ ఖగార్ నిలిపివేయాలి: సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య



**తొలి అక్షర/మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 7:** ప్రజాసామిక హక్కుల కోసం పోరాడుతున్న మావోయిస్టులతో కేంద్ర ప్రభుత్వం చర్చలు జరిపి దేశంలో శాంతిని నెలకొల్పాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం గార్ల మండల కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో రాజకీయ పార్టీలు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశం లో గౌని ఐలయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ మధ్య భారతంలో ఉన్న అపారమైన ఖనిజ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టేందుకే బీజేపీ ఆధ్వర్యంలోనీ కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ ఖగార్ పేరుతో మావోయిస్టులపై, ఆదివాసులపై విచక్షణారహితంగా హత్యాకాండను కొనసాగిస్తుందని అన్నారు. ఈ దేశ పౌరులైన ఆదివాసులు, మావోయిస్టులపై సైనిక బలగాలతో యుద్ధం చేయడం దుర్మార్గమైన చర్యన్నారు. కర్రె గుట్టల్లో, దండకారణ్యంలో సైనిక బలగాలను మోహరించి ఆదివాసి ప్రజలను హత్యలు చేస్తూ దేశంలో బయోత్పాతాన్ని సృష్టిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులపై ఆదివాసులపై కొనసాగిస్తున్న హత్యాకాండను తీవ్రంగా ఖండించారు. దేశంలోని అన్ని వర్గాల ప్రజలు కేంద్ర ప్రభుత్వ ధమనకాండను ఆదివాసి మానవ హననాన్ని నిలిపేంతవరకు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ నెల 9న మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఆపరేషన్ ఖగార్ ను నిలిపివేయాలని మావోయిస్టులతో చర్చలు జరిపి దేశంలో శాంతిని నెలకొల్పాలని రాజకీయ పార్టీలు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించనున్నామని తెలిపారు. ఈ ర్యాలీకి జిల్లా నలుమూలల నుండి పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు న్యాయవాది విశ్వ జంపాల అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కందునూరి శ్రీనివాస్, సిపిఎం మండల కార్యదర్శి అలువాల సత్యవతి, సిపిఐ మండల కార్యదర్శి జంపాల వెంకన్న, టిఆర్ఎస్ మండల కార్యదర్శి పానుగంటి రాధాకృష్ణ, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు మాలోత్ మాన్య, గౌని భద్రయ్య, ఎర్రి రవి, వివిధ రాజకీయ పార్టీల ప్రజాసంఘాల నాయకులు వంగూరి పెద్ద వెంకటేశ్వర్లు, గణేష్, నాగేంద్ర పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మన్యం వీరుడికి ఘనంగా నివాళులు: నేతాజీ సేవా సమితి



**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 7:** భారతదేశ స్వాతంత్ర్య చరిత్రలో తెలుగువారు అని అనగానే మొదటగా గుర్తొచ్చే వ్యక్తి అల్లూరి సీతారామరాజు, పోరాట శైలీ, గెరిల్లా యుద్ధ పద్ధతులను ఉపయోగించి బ్రిటిష్ సైన్యాన్ని ఎదుర్కొని, గిరిజన హక్కుల కోసం పోరాడిన యోధుడు. 07 మే 2025 న నేతాజీ సేవాసమితి ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు 101 వ వర్ధంతి సందర్భంగా మొదటగా ఉదయం 8 గంటలకు కురవి మండలం నారాయణపురం గ్రామంలో నివాసం ఉంటున్న అల్లూరి కుటుంబ సభ్యులను కలిసి గ్రామంలో గల అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తరువాత మానుకోట లో కాసం షాపింగ్ మాల్ ఎదురుగా చిత్రపటాన్ని ఏర్పాటు చేసి ఘనంగా నివాళులు అర్పించారు. నేతాజీ సేవా సమితి వ్యవస్థాపకులు డాక్టర్ కందుల నాగరాజు మాట్లాడుతూ బ్రిటిష్ వాడిపై పంజా విసిరి, బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించి, బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన స్వాతంత్ర్య సమరయోధుడు, త్యాగం ,ధైర్యసాహసాలు భారతదేశంలో ఎంతోమంది యువకులకు స్ఫూర్తినిచ్చాయని, స్ఫూర్తిని పొందిన వారిలో నేను కూడా ఒకరిని అని, అల్లూరి సీతారామరాజు విగ్రహాన్ని మానుకోటలో ఏర్పాటు చేయాలని అల్లూరి కుటుంబ సభ్యులను కోరారు. అల్లూరి సీతారామరాజుకి భారతరత్న ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో నేతాజీ సేవా సమితి ఉపాధ్యక్షులు కాశెట్టి లక్ష్మణ్, కుదురుపాక వివేక్, కురియావుల గంగాధర్, మైసరోహిత్, బోనగిరి లక్ష్మీనారాయణ, ,వొబ్బిలి శెట్టి రామకృష్ణ, బవిరిశెట్టి శ్రీనివాస్, సంతోష్, విశ్రాంత సైనికులు తండ సత్యనారాయణ, శోభన్ బాబు, రవి యాదవ్, జంగిలి ముకేష్, విహెచ్పి కార్యదర్శి నరేష్ సభ్యులు ,దిలీప్ ప్రశాంత్ ,యశ్వంత్ముఖేష్, ప్రవీణ్, జనార్ధన్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు సిపిఎం సన్మానం

**తొలి అక్షరం/రామన్నపేట మే 7:** సిరిపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఇటీవల విడుదలయ్యిన పదవతరగతి, ఇంటర్ పరీక్ష ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో సన్మానం నిర్వహించి అభినందనలు తెలపడం జరిగింది. ఈ సందర్బంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివి ఉత్తమ ఫలితాలు సాధించడం ఆదర్శనీయమని అన్నారు. రాబోయే ఉన్నత చదువుల్లో మరింత కష్టపడి కన్న తల్లిదండ్రులకు, పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. పదవ తరగతిలో అధిక మార్కులు సాధించిన సంగిశెట్టి రాజేష్, సిల్వేరు వరుణ్ ఇంటర్ పాలితాల్లో ప్రతిభ కనబర్చిన కునూరు స్పందన, శ్రీమోజు సందీప్ కుమార్లను షాలువాతో సన్మానించి అభినందించారు. జిల్లా కమిటీ సభ్యులు బల్గురి అంజయ్య,సిపిఎం శాఖ కార్యదర్శిఅంబటి మల్లారెడ్డి,మాజీ ఎంపీటీసీ బడుగు రమేష్,పాల సంఘం చైర్మన్ బల్గురి ఉపేందర్,కునూరు వెంకటేష్,భారత మృత్యుంజయ,మిర్యాల భాస్కర్, రాపోలు ప్రభాకర్, దోమలపల్లి నర్సింహా,సిల్వేరు రాజు,అక్బర్, వర్కాల నాగరాజు,జెల్ల శ్రీనాదం,కునూరు గణేష్, గుంజె సైదులు, మార్త భూపాల్ తదితరులు పాల్గొన్నారు.





# కల్లెపు వీరారెడ్డి,జ్యోతి వివాహ వార్షికోత్సవం సన్మానం

**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 7:** మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలో వివాహ వార్షికోత్సవ జరుపుకుంటున్న ఆత్మీయ మిత్రుడు, భగత్ సింగ్ స్టడీ సర్కిల్ వ్యవస్థాపక అధ్యక్షులు, ప్రభుత్వ ఉపాధ్యాయులు కల్లెపు వీరారెడ్డి, జ్యోతిల వివాహ వార్షికోత్సవ 5 ఏ ఎమ్ ఆధ్వర్యంలో రవి మెడికల్ అధ్యక్షతన పూలమాల , శాలువాలతో ఘనంగా సత్కరించి, కేక్ కట్ చేయడం జరిగింది. ఆత్మ చైర్మన్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నల్లు సుధాకర్ రెడ్డి, మా అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు లయన్ బొడ్డుపల్లి ఉపేంద్రం, మాచర్ల రమేష్, పాల బిందెల మల్లయ్య ఉషోదయ వాకర్స్ అధ్యక్షులు, కామ సంజీవరావు అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు, తిరుమల గార్డెన్ అధినేత, ఉదయ వాకర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆకుల శంభయ్య , పరంధామయ్య , తులసి గిఫ్ట్ అధినేత,రాజేందర్ ఎల్ఐసి ఏజెంట్,తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకు ఉద్యోగిని సన్మానించిన సిబ్బంది



**తొలి అక్షరం/రామన్నపేట మే7:** రామన్నపేట తేదీ 7 /5 /2025 రోజున రామన్నపేట పట్టణ కేంద్రంలోని కెనరా బ్యాంక్ లో చైతన్య ఆఫీసర్ నుండి బ్యాంకు మేనేజర్ ప్రమోషన్ సంద ర్భంగా వీడ్కోలు కార్యక్రమమం బ్యాంక్ మేనేజర్ లాలూ నాయక్ నిర్వహించారు కస్టమర్లకు కెనరా బ్యాంక్ సిబ్బంది సేవలు అందిస్తున్నారని భవిష్యత్తులో ఇంకా రామన్నపేట కెనరా బ్యాంకు మంచి పేరు రావాలని కోరారు చైతన్య కి శాలువాతో సత్కరించి స్వీట్లు పంచారు వారికి తెలంగాణ ఉద్యమ నేత టిఆర్ఎస్ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్కే చాంద్ బిజెపి మాజీ జిల్లా ఉపాధ్యక్షులు కర్ణ కంటి వెంకటాచారి లు అభినందనలు తెలియజేశారు ఆఫీసర్ సందీప్ బ్యాంకు సిబ్బంది,నిరంజన్ రెడ్డి శ్రీధర్, పాపయ్య, మనోజ్ ,తదితరులు పాల్గొన్నారు

# విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం



**తొలి అక్షరం/రామన్నపేట మే 7:** రామన్నపేట మండలం సర్నేనిగూడెం గ్రామంలో నూతనంగా ప్రతిష్టాపన చేసిన బొడ్రాయి, పెద్దమ్మ తల్లి, శ్రీ శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి హజరై ప్రత్యేక పూజలు నిర్వహించిన., నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

# శ్రీలక్ష్మి నరసింహ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే8:** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం వెంకటాపురం గ్రామంలోని శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వార్షిక బ్రమోత్సవాలకు ఆలేరు మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్య గౌడ్ ని ఆహ్వానించిన గ్రామ పెద్దలు.

# ఆర్మీకి మద్దతుగా రాజపేటలో బిజెపి ర్యాలీ

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే8:** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండల కేంద్రంలో బుధవారం రోజున ఆపరేషన్ సింధూర ఇండియన్ ఆర్మీకి మద్దతుగా భారతీయ జనతా పార్టీ ర్యాలీ తీయడం జరిగింది. మండల బిజెపి మరియు అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



# యాదగిరిగుట్టలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే8:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మున్సిపాలిటీ పరిధిలో గురువారం రోజున ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగనున్నట్లు విద్యుత్ శాఖ ఏఈ సురేంద్ర నాయడు బుధవారం రోజున ఒక ప్రకటనలో తెలిపారు. విశ్వసుందరీ పోటీదారుల రాకకు ముస్తాబు .72వ మిస్ వరల్డ్ పోటీలకు హైదరాబాద్ ఆతిథ్యం ఇస్తున్న సందర్భంగా మిస్ వరల్డ్ పోటీలకు వచ్చే వారంతా యాదగిరిగుట్ట దేవస్థానం సందర్శించనున్న యాదగి రిగుట్ట పట్టణ రహదారులకు ఇరువైపులా ఆకర్షణీయంగా తీర్చిద్దేందుకు విద్యుత్ స్తంభాలకు రంగులు వేయనున్న సందర్భంగా యాదగిరిగుట్ట మెయిన్ రోడ్డు పాదాల నుండి గుండ్లపల్లి వరకు మార్కెట్ యార్డుకు విద్యుత్ సరఫరాకు అంత రాయం కలుగుతుందని,వినియోగదారులు సహకరించాలని కోరారు.

## ఆలేరు పోలీసు స్టేషన్ ఎస్‌హెచ్ఓగా బాధ్యతలు చేపట్టిన సీఐ ఎం కొండల్ రావు




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే7:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపల్ కేంద్రంలో బుధవారం రోజున ఆలేరు పోలీసు స్టేషన్ హౌస్ ఆఫీసరుగా సిఐ ఎం కొండలరావు బాధ్యతలు స్వీకరించిన ఎస్సై కోమాండ్ల రజనీకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏఎస్ఐలు, హెడ్కానిస్టే బుల్స్, కానిస్టేబుల్స్ ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఎమ్మెల్సీ కవితను కలిసిన యువనాయకుడు సురేష్



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో,మే8:** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకోండుర్ మండలానికి చెందిన బిఆర్ఎస్ యువనాయకుడు చామల సురేష్ రెడ్డి బుధవారం రోజున జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను హైదరాబాద్ లోని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసినారు.

# కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే తరలించాలి

- రైతుల యొక్క వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి
- టార్పాలిన్లు,గన్ని సంచులు,సౌకర్యాలను సిద్ధంగా ఉంచాలి
- జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

**తొలి అక్షరం/నర్సింహులపేట,07 మే:** కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే తరలించాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. బుధవారం మండలంలోని వంతడుపుల స్టేజి వద్ద ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రైతులకు ఇబ్బందులు లేకుండా వేగం పెంచి తక్షణ చర్యలు తీసుకోవాలని అన్నారు.కొనుగోలు చేసిన రైతుల యొక్క వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేసి వెంటనే డబ్బులు పడే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.వాతావరణ పరిస్థితి కారణంగా కొనుగోలు కేంద్రాలలో టార్ఫాలిన్లు,గన్ని సంచులు సిద్దంగా ఉంచాలని సూచించారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం సూచించిన విధంగా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఆదేశించారు.రవాణా చేసే సందర్భంలో లారీలు,హమాలీలను సిద్ధంగా ఉంచుకోవాలని ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. డిప్యూటీ తహశీల్దార్ సుధాకర్ నాయక్,ఐకెపి సీసీలు భీముడు తదితరులు ఉన్నారు.



# యువత స్వయం ఉపాధితో వృద్ధి చెందాలి

- ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి
- ఇంటి లోపల అలంకరణకు సంబంధించిన అన్ని రకాల మెటీరియల్ అందిస్తున్న (శ్రీనివాస ట్రేడర్స్) వారు ప్రజలకు నాన్యతతో పాటు తక్కువ ధరకు అందించాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శెంకర్ తెలిపారు







**తొలి అక్షరం/షాద్ నగర్, మే 07:** రంగారెడ్డి జిల్లా,షాద్ నగర్ పట్టణం పరిగి రోడ్ వైపై బావర్చి హెూటల్ పక్కన మల్లికార్జున కాలనీలో నంగి అంజయ్య తనయుడు నంగి సుధాకర్ నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీనివాస ట్రేడర్స్ ను స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, కాంగ్రెస్ ఎమ్మెల్సీ పట్నం నరేందర్ రెడ్డి లంచానంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నడుస్తున్న కాలనుగుణంగా యువత స్వయం ఉపాధితో ముందుకు సాగడం అభినందనీయం అని అన్నారు. నూతన గృహలకు ఇంటిరియర్ డిజైన్స్ లో నాణ్యత, ప్రమాణాలతో కూడిన వస్తువులను ఉపయోగించి ప్రజల మన్ననలు పొందాలని తెలిపారు. ఈ ఆధునిక యుగం లో గృహలకు అందంగా తీర్చి దిద్దెందుకు అందరు కోరుకుంటారని అందుకు గాను జిల్లేడు చౌదర్ గూడెం మండలం చేగిరెడ్డి ఘనపురం కు చెందిన నంగి సుధాకర్ 12 సంవత్సరాలనుండి ఇంటిరియర్ డిజైన్స్ పై అనుభవం కలిగి ఈ రోజు షాద్ నగర్ పట్టణం లో శ్రీనివాస ట్రేడర్స్ ప్రారంభించడం చాలా మంచి పరిణామం అని కొనియాడారు. ఇంటిరియర్ డిజైన్స్ లో స్కాబ్ ఫోల్డింగ్, పాలో సీలింగ్, వాల్ పన్నింగ్, వాల్ పేపర్, పీవీసీ డబ్ల్యూపిసి సీలింగ్, లాంటి పనులలో 12 సంవత్సరాల అనుభవం కలిగిన నంగి సుధాకర్ స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలని కోరారు. ఈ సందర్భంగా అతిధులకు ప్రోప్రైటర్ నంగి అంజయ్య, నంగి సుధాకర్ పూలబొకే, శాలువాలతో సన్మానించారు. ఈ ప్రారంభోత్సవం లో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, బాబర్ అలీ ఖాన్, మాజీ మున్సిపల్ చైర్మన్ నరేందర్, బచ్చలి నరసింహ, రఘు నాయక్, మొహమ్మద్ ఇబ్రహీం, నవీన్ చారి, గోదా మాదవులు, రాష్ట్ర ఎస్సి సెల్ ఉపాధ్యక్షులు జలపల్లి నరేందర్, శంషాబాద్ మున్సిపల్ ఎస్సి సెల్ అధ్యక్షులు రమేష్, శంషాబాద్ మండలం కాంగ్రెస్ అధ్యక్షులు గడ్డం శేఖర్ యాదవ్, ఉపాధ్యక్షులు రమేష్, షాద్నగర్ నిజయోజకవర్గ కాంగ్రెస్ అధ్యక్షురాలు పిట్ట రజిత,చేగిరెడ్డి ఘనపురం మాజీ సర్పంచ్ మొగ్గలి శివ,కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,శేకర్ గౌడ్,సత్యనారాయణ రెడ్డి,జగన్ మోహన్ రెడ్డి, రాకేష్, సంజు,గొల్ల నవీన్,నల్లమోని శ్రీధర్, మంచిర్యాల సురేష్, సాయిలు, యాదయ్య,ముబారక్ అలీ ఖాన్, మహబూబ్, ఖదిర్,అఫ్రోజ్, జెర్నలిస్ట్ గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ సింధూర్..



**తొలి అక్షరం/రామన్నపేట మే 7:**ఒకటిన్నర బిలియన్ మనసుల్లోఆనందం నింపిఛాతి పైకి లేసేలా చేసిందేఈ ఆపరేషన్..భారతావని మీదకుట్రలు చేద్దామనే ఆలోచనలుఎవరు చేసినాజవాబు ఇలాగేఅనిబలంగా పంపిన సందేశం..ఆపరేషన్ సింధూర్..పహల్గావ్ బైసరన్‌కొండల అందాల కోసమొచ్చిఉగ్ర తూటలకు బలైనఅమాయకుల మరణాలకుభారతంచెప్పిన జవాబేఈ ఆపరేషన్..కుట్రలు ఎవరు చేసినాప్రతిస్పందన ఇలాగేఅనిబలంగా పంపిన సందేశం..ఆపరేషన్ సింధూర్..నఫ్రత్ అనే షర్బత్ పంచిహిందుస్తాన్ మీదదాడులకు ముష్కరులనుజి ఉసిగొల్పుతున్న ఉగ్రనాయకులకుఈట్ కా జవాబ్ పత్తర్ సేఅని భోదపడేలా చెప్పిందేఈ ఆపరేషన్.. కుట్రలు ఎవరు చేసినాఫలితం ఇలాగేఅనిబలంగా పంపిన సందేశం.. ఆపరేషన్ సింధూర్..ఈ ఆపరేషన్‌రాజకీయ అస్త్రం కాదుస్వాభిమానంస్వతంత్రత మీద దాడికి ప్రతి దాడేఅనిఈ ఆపరేషన్‌రక్తం రుచి మరిగినఉగ్రవాదుల అంతంకోసమే తప్పఅమాయకుపై దాడి కాదనిప్రపంచం అర్థం చేసుకోవాలి..భారత్ వైపు మోసపూరిత చూపులు ఎవరు చూసినాభారత్‌పై కుట్రలుఎవరు చేసినాఅంతిమంగా జరిగేది ఇదేఅనిబలంగా పంపిన సందేశమేఆపరేషన్ సింధూర్..డాక్టర్ ఫిరోజ్

# ఆత్మకూరు(ఎం)మండలాభివృద్ధికిపాటుపడుతున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకి ధన్యవాదాలు

- ప్రముఖ పారిశ్రామికవేత్త జిల్లా కాంగ్రెసు పార్టీ నాయకులు తొర్ర విష్ణు నేత



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే7:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని మెయిన్ రోడ్డు నుంచి ఊరిలోకి పోవడానికి రోడ్డు పనులను ప్రారంభించారు . ప్రస్తుతం మెయిన్ రోడ్ నుంచి అంగడి వరకు రోడ్డుకి కంకర పోసి పనులు ప్రారంభించారు . ఆలేరు అభివృద్ధి ప్రదాత , అన్ని రంగాల్లో ఆత్మకూరుని అభివృద్ధి చేస్తున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకి జిల్లా కాంగ్రెస్ నాయకులు తొర్ర విష్ణు ధన్యవాదాలు తెలిపారు . ఈ సందర్భంగా తొర్ర విష్ణు మాట్లాడుతూ ఆత్మకూరు గ్రామంలోనికి రోడ్డు పనులు ప్రారంభం అయిన సందర్భంగా రోడ్డుకి ఇరువైపుల ఉన్న దుకాణదారులు రోడ్డు పనులకు ఇబ్బందులు పడకుండా మీ సంపూర్ణ సహకారం కావాలని కోరారు . ఎన్నో ఏండ్ల కలని నెరవేర్చబోతున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకి మనం అందరం అండగా ఉండాలని ఇంకా ఎక్కువ నిధులు మంజూరు చేయించుకొని ఆత్మకూరుని అగ్రగామిగా నిలబెడుదాం అని ప్రముఖ పారిశ్రామికవేత్త జిల్లా కాంగ్రెసు పార్టీ నాయకులు తొర్ర విష్ణు నేత అన్నారు .

# ధాన్యం కొనుగోళ్లు,కేంద్రాల నిర్వహణ, రవాణాలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

- జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్



**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 7:** ధాన్యం కొనుగోళ్లు, కేంద్రాల నిర్వహణ, రవాణాలో నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత సిబ్బందిపై చర్యలు తీసుకుంటామన్నారు, జిల్లా కలెక్టర్ బుధవారం కలెక్టరేట్ ఎన్ఐసి సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ కె.వీరబ్రహ్మాచారి,సంబంధిత అధికారులతో కలిసి ధాన్యం కొనుగోలు, కేంద్రాల నిర్వహణ, రవాణా తదితర అంశాలపై కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు,ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వ్యవసాయ ప్రాథమిక సహకార శాఖ, ఐకెపి, గిరిజన కార్పొరేషన్, హార్టికల్చర్ తదితర శాఖల ద్వారా నిర్వహించబడే ధాన్యం కొనుగోళ్ల కేంద్రాలలో ప్రభుత్వ నాంస్ ప్రకారం ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, కొనుగోలు కేంద్రాలలో గన్ని సంచులు, అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించిన వివరాలు రైతుల ఖాతా వివరాలను ఆన్లైన్లో నమోదు చేసి డబ్బులు పడేవిధంగా చర్యలు తీసుకోవాలని, ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృశ్యం అన్ని కేంద్రాలలో టార్పాలిన్స్ , అందుబాటులో ఉంచుకోవాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే తరలించాలని సూచించారు, రవాణా చేయు సందర్భంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు, డిమాండ్ కు అనుకూలంగా లారీలు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు,ఎట్టి పరిస్థితులలో నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత సిబ్బంది, కాంట్రాక్టర్స్ లపై శాఖపరమైన చర్యలు తీసుకుంటామన్నారు,అన్ని శాఖల సమన్వయంతో జిల్లాలో కేంద్రాల నిర్వహణ చేయాలని ఆదేశించారు,ఈ సమావేశంలో రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణవేణి, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, డిసిఓ వెంకటేశ్వర్లు, డీఎస్ఓ ప్రేమ్ కుమార్, డిఎం సివిల్ సప్లై కృష్ణవేణి, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయ, వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల, డివిహెచ్ఓ మరియన్న , తదితరులు పాల్గొన్నారు.


# ఘనంగా వాసవీ కన్యకా పరమేశ్వరి జయంతి వేడుకలు

- వైభవంగా సాగిన సామూహిక కుంకుమ పూజలు



**తొలి అక్షరం/నెక్కొండ మే 7:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో కొలువుదీరిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. వైశాఖ శుద్ధ దశమి వాసవి అమ్మవారి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని, నెక్కొండ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో విశేష పూజా కార్యక్రమాలు ఏటేటా నిర్వహిస్తుండడం విశేషం. దీనిలో భాగంగా ఉదయం ఆలయంలోని అమ్మవారి మూలవిరాట్టుకు పంచామృత అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయంలోని కళ్యాణ మండపంలో అమ్మవారికి విశేష కుంకుమ పూజలు జరిపారు. ఆలయ అర్చకులు బివియస్ శాస్త్రి ఆధ్వర్యంలో అర్చకులు గోపాలకృష్ణమూర్తి శర్మ, వేద జ్యోతిష పండితులు శ్రావన్ శాస్త్రి పర్యవేక్షణలో పూజలు సాగాయి. గణపతి పూజ గౌరీ పూజ కుంకుమ పూజ చేసి అమ్మవారికి హారతి నైవేద్యం సమర్పించారు. వేద పండితుల ఆశీర్వచన అనంతరం పూజల్లో పాల్గొన్న భక్తులు వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు. అమ్మవారికి ఒడి బియ్యం, నూతన వస్త్రాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆర్యవైశ్య సంఘం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, ధర్మకర్తల మండలి సభ్యులు గుంటుపల్లి ప్రభాకర్ రావు, వాసవి జయంతి ఆర్యవైశ్య సంఘ పట్టణ కమిటీ ప్రతినిధులు దొడ్డ విజయ్, నగేష్, మాజీ సొసైటీ చైర్మన్ లు మారం రాము, కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి , భూపతి వీరన్న, నంగునూరు శివయ్య,గందే రాజు, చారుకొండ నరేష్, కన్నె గుండ్ల అశోక్ , గుమ్మడవెల్లి లక్ష్మీనారాయణ, రాయిడి లక్ష్మయ్య, బొల్లం పూర్ణ చందర్, శివ,పాలకుర్తి వెంకటేశ్వర్లు, లింగమూర్తి, కొత్తపల్లి రాజు, కర్నాటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# బోడ్రాయి ఈధమ్మ మల్లన్న దుర్గమ్మ మహెూత్సవాలలో పాల్గొన్న ఆలేరు తాజా మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే8:** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూర్ మండలం మేడికుంటపల్లి గ్రామంలో జరుగుతున్న బొడ్రాయి, ఈధమ్మ, మల్లన్న, దుర్గమ్మ మహెూత్సవాలలో బాగంగా అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు తాజామాజీ శాసనసభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి.ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల, గ్రామ నాయకులు పాల్గొన్నారు.



# మే 20న జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

**• ప్రీమియర్ వద్ద సమ్మె పోస్టర్ ఆవిష్కరణలో సీఐటీయు రాష్ట్ర కార్యదర్శి భూపాల్ కార్మికులకు పిలుపు**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే8:** కేంద్ర ప్రభుత్వం అవలంబించే కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, లేబర్ కోడ్ ల రద్దును కోరుతూ మే 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో అన్నిరంగాల కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని సీఐటీయు రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ భూపాల్ కార్మికులకు పిలుపునిచ్చారు. యాదగిరిగుట్ట మండలం పెద్దకందుకూరులోని స్థానిక ప్రీమియర్ పరిశ్రమ వద్ద సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశంతో కలిసి పరిశ్రమ గేట్ వద్ద మే 20 సమ్మె పోస్టర్ ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ల ప్రయోజనం కోసం గతంలో పోరాడి సాధించుకున్న 29 చట్టాలను రద్దు చేసి వాటికి బదులుగా కార్మికులను మోసగిస్తూ 4లేబర్ కోడ్ లను తీసుకువచ్చారని విమర్శించారు. మోదీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి కార్పొరేట్ లకు 16 లక్షల 35 వేల కోట్లు మాఫీ చేశారని విమర్శించారు. కనీస వేతనం, సంఘం పెట్టుకునే హక్కు, సమ్మె హక్కు కాలరాయబడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. 8గంటల పనిని 12గంటలకు పెంచి కార్మికులను శ్రమ దోపిడీకి గురి చేస్తున్నారని విమర్శించారు. కులం, మతం, అస్తిత్వ భావజాలంతో కార్మికోద్యమం దెబ్బ తీయడానికి, రాజకీయ ప్రయోజనాలను కాపాడుకోవడానికి బిజెపి ప్రయత్నిస్తుందని తెలియజేశారు. కావున కార్మిక ఐక్య పోరాటలను ఉదృతం చేస్తూ జాతీయ స్థాయిలో కార్మిక సంఘాలు ఇచ్చిన మే 20 దేశ వ్యాపిత సమ్మెను కార్మిక వర్గ కర్తవ్యంగా భావించి ప్రతీ కార్మికుడు సమ్మెలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం, యూనియన్ జనరల్ సెక్రెటరీ సిహెచ్ రమేష్, జిల్లా సహాయ కార్యదర్శి సుబ్బూరు సత్యనారాయణ, పి గణేష్, బి వెంకటయ్య, జి నగేష్, ఎం వెంకటేష్, టిఎన్టీయుసి నాయకులు రేగు బాల నరసయ్య,హెచ్ఎంఎస్ నాయకులు ఎస్ సంపత్, డి చంద్ర కుమార్, ఎం రాజు, ఐఎన్టీయుసి నాయకులు పి రాజిరెడ్డి, ఏ సిద్దయ్య, పి సిద్దయ్య పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**• తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్**




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే8:** జాతీయ గ్రామీణ ఉపాధి పథకంలో పనిచేస్తున్న కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా, రాష్ట్ర కమిటీ సభ్యులు గంగాదేవి సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో చౌటుప్పల మండల పరిధిలోని పెద్దకొండూరు, చిన్నకొండూరు గ్రామాలలో ఉపాధి హామీ పని ప్రదేశాలను సందర్శించి కార్మికుల సమస్యలు తెలుసుకున్న అనంతరం నర్సింహ, సైదులు మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఆనాడు అనేక పోరాటాలు చేసి సాధించుకుంటే నేటి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పథకాన్ని ఎత్తివేయాలని కుట్ర చేస్తుందని అన్నారు. నీడ కోసం టెంట్, తాగడానికి సరిపడా నీళ్లు, మెడికల్ కిట్టు, పనిచేయడానికి పనిముట్లు ఆనాడు ఇస్తే ఈనాటి ఈ బీజేపీ ప్రభుత్వం ఆ మౌలిక వసతులు అన్ని తొలగించిందని విమర్శించారు. కొత్త కొత్త జీవోలు తెచ్చి ఉపాధి హామీ కార్మికులతో చెలగాటమాడుతున్నారని అన్నారు. రెండు పూటలా ఫోటోల విధానం, ఆధార్ కార్డు అనుసంధానము చేసి అనేక కొర్రీలు పెడుతుందని విమర్శించారు. పేరుకు రోజుకు 307 రూపాయలు ఇవ్వాలని ఉన్న కొలతల పేరుతో 150 నుండి 200 రూపాయలు దాట్టడం లేదని ఈ చాలీచాలని కూలితో తమ కుటుంబాలు ఏ విధంగా పోషించుకుంటారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇప్పటికైనా సంవత్సరానికి 200 రోజుల పని దినాలు కల్పించి, రోజు కూలి 600 ఇచ్చి, మౌలిక వసతులు కల్పించి, ప్రమాద బీమా సౌకర్యం కూడా తీసుకురావాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను వారు డిమాండ్ చేశారు. ఉపాధి రక్షణ కోసం, డిమాండ్ల సాధన కోసం ఈనెల 20న నిర్వహిస్తున్న గ్రామీణ బంద్ ను జయప్రదం చేయాలని నర్సింహ, సైదులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యురాలు రాపోతు పద్మ, మానే సలయ్య, మండల ఉపాధ్యక్షులు చింతల సుదర్శన్, జక్కిడి రమణారెడ్డి, గూడూరు తిరుమల్ రెడ్డి, సంజీవ లక్ష్మయ్య, జక్కిడి రాజిరెడ్డి, ఉపాధి హామీ కార్మికులు పార్వతమ్మ, సత్తమ్మ, అండమ్మ, సుగుణమ్మ, లక్ష్మమ్మ ,యశోద, రమణమ్మ, ఐలమ్మ, పావని, నిర్మల, సుగుణ, శంకరమ్మ, రాములమ్మ, ఈశ్వరమ్మ, చంద్రమ్మ, అనిత, లావణ్య, నరసింహ, ముత్తయ్య, లక్ష్మయ్య, మల్లయ్య, పాపయ్య, బుచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.



# అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

**• సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కల్లూరు మల్లేశం**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే8:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం బుధవారం రోజున మండలంలో అర్హులైన నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆలేరు సిపిఎం పార్టీ మండల కార్యాలయంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరీ మల్లేశం మాట్లాడుతూ మండలంలోని అర్హులైన పేదలందరికీ ఎలాంటి షరతులు లేకుండా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని, ఇందిరమ్మ కమిటీల పేరుతో రాజకీయ జోక్యాన్ని నివారించి అధికారులే అర్హులైన పేదలందరికీ ఇండ్లను ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే రాజీవ్ యువ వికాసం పథకంలో సిబిల్ స్కోర్ చూడడం అనేది నిరుద్యోగులకు స్వయం ఉపాధి పథకం రాకుండా పోతుంది , అధికారులు అట్టి రాజీవ్ వికాస పథకంలో అర్హులైన నిరుద్యోగులకు 6000 కోట్ల రూపాయలతో స్వయం ఉపాధి పథకాన్ని అందిస్తామని చెప్తూనే, ఆ పథకంలో సిబిల్ స్కోర్ చూడడం ద్వారా లబ్ధిదారులను సగానికి పైగా తిరస్కరణకు గురి చేసేటట్లుగా ప్రభుత్వ నిబంధనలు తీసుకుని వస్తుంది . అట్టి నిబంధనలను తొలగించి లబ్ధిదారులను అన్ని కార్పొరేషన్ల ద్వారా గుర్తించి పారదర్శకంగా రాజీవ్ యువ వికాసం పథకాన్ని అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి దూపటి వెంకటేష్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు సూదగాని సత్య రాజయ్య, పిక్క గణేష్, సంఫీ రాజు, మిట్ట శంకరయ్య, చౌడబోయిన యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

# రొడ్డ అంజయ్య 3వ వర్ధంతి సదస్సును జయప్రదం చేయండి

**• తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా పిలుపు**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే8:** తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం పూర్వ జిల్లా అధ్యక్షులు, అనేక కూలీ, భూ పోరాటాలు నడిపిన అమరజీవి కామ్రేడ్ రొడ్డ అంజయ్య 3వ వర్ధంతి సందర్భంగా ఈనెల 12వ తేదీన చౌటుప్పల్ మండల కేంద్రంలో నిర్వహిస్తున్న సదస్సును జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ పిలుపునిచ్చారు. బుధవారం చౌటుప్పల్ పట్టణంలోని సంఘం కార్యాలయంలో మండల అధ్యక్షులు గంగాదేవి సైదులు అధ్యక్షతన మండల కమిటీ సమావేశం జరగగా ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ నేటికీ అనేక మంది వ్యవసాయ కూలీలు గ్రామీణ పేదలు సెంట్ భూమి లేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వెలిబుచ్చారు. చౌటుప్పల ప్రాంతంలో సంవత్సరాలుగా ప్రభుత్వ భూములను సాగు చేసుకుంటున్న పేదలకు నూతన పాస్ బుక్కులు లేకపోవడంతో అనేక రకాలైన ఇబ్బందులకు గురవుతున్నారని ఇప్పటికైనా ప్రభుత్వము ప్రభుత్వ భూములను సేద్యం చేసుకుంటున్న పేదలందరికీ నూతన పాస్ బుక్కులు ఇవ్వాలని డిమాండ్ చేసినారు. ఇండ్లు, ఇండ్ల స్థలాలు కూడా నేటికీ చాలామందికి లేవని ఇందిరమ్మ ఇండ్లు కాంగ్రెస్ కార్యకర్తలకు కాకుండా ఇల్లు లేని ప్రతి పేదవారికి రాజకీయాలకు అతీతంగా ఇంటి స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణానికి రూ. 10 లక్షలు ఇవ్వాలని ప్రభుత్వానికి నర్సింహ సూచించారు. అమరజీవి కామ్రేడ్ రొడ్డ అంజయ్య వర్ధంతి సందర్భంగా భూమి, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ – పాలకుల వైఖరిపై సదస్సు నిర్వహిస్తున్నామని ఈ సదస్సుకు రాష్ట్ర, జిల్లా నాయకత్వము పాల్గొంటున్నారని ఈ సదస్సులో వ్యవసాయ కూలీలు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శి బొజ్జ బాలయ్య, జిల్లా కమిటీ సభ్యులు బొయే యాదయ్య, మానే సాలయ్య, రాపోతు పద్మ, మండల ఉపాధ్యక్షులు మీసాల శ్రీనివాస్, మండల సహాయ కార్యదర్శి చింతల సుదర్శన్, మండల కమిటీ సభ్యులు యాట ముత్యాలు, జంగం అంజయ్య, గువ్వల చంద్రయ్య, కొండ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వ దళిత రత్న అవార్డు పొందిన దర్గాయి హరిప్రసాద్



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే8:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవముల సందర్భంగా ప్రతి సంవత్సరం రాష్ట్రవ్యాప్తంగా దళిత సమస్యలపై అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ముందుకు తీసుకువెళ్లే విధంగా పనిచేస్తున్న అత్యుత్తమ వ్యక్తులను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం సాంఘిక సంక్షేమ శాఖ ఇచ్చే దళిత రత్న అవార్డును ఈ సంవత్సరం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవాల సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం అధ్యక్షులు భువనగిరి పట్టణానికి చెందిన దర్గాయి హరి ప్రసాద్ కి బుధవారం రోజు హైదరాబాదులోని సంక్షేమ భవన్ సాంఘిక సంక్షేమ కార్యాలయంలో రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతం చేతులమీదుగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా దళిత రత్న అవార్డు గ్రహీత దర్గాయి హరిప్రసాద్ మాట్లాడుతూ భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆలోచన విధానంలో పని చేస్తూ దళిత సమస్యలపై గత రెండు దశాబ్దాలకు పైగా పోరాడుతున్న నన్ను గుర్తించి నాకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక దళిత రత్న అవార్డు అందజేసిన ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతంకి సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహకి, అంబేద్కర్ జయంతి ఉత్సవాల కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్,నాయకులు పడిగెల ప్రదీప్, దాసరి మధు, తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవాలకు హాజరు కావాలని గొంగిడి మహేందర్ రెడ్డికి ఆహ్వాన పత్రిక అందచేత



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే8:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం దాతారుపల్లి గ్రామంలో మే 15 నుంచి 17 వరకు జరిగే శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలకు హాజరు కావాలని ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీ మాజీ చైర్మన్, టెస్కాబ్ మాజీ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డికి బుధవారం రోజున దాతారుపల్లి గ్రామ పెద్దలు ఆహ్వానించారు. యాదగిరిగుట్ట గొంగిడి నిలయంలో మహేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి బ్రహ్మోత్సవాలకు హాజరు కావాలని ఆహ్వాన పత్రిక అందించారు.

# చిన్నపిల్లలకు టీకాలు తప్పనిసరి వేయించాలి

**- ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం సూపర్వైజర్ సుజాత**



**తొలి అక్షరం/నర్సింహులపేట, మే07:** చిన్న పిల్లలకు టీకాలు తప్పనిసరి వేయించాలని ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం సూపర్వైజర్ సుజాత అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఉప కేంద్రంలో గర్భిణీలకు,చిన్న పిల్లలకు టీకాలను అందించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ దంతాలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు చైతన్య ఆదేశాల మేరకు ఆరోగ్య ఉప కేంద్రాన్ని పరిశీలించినట్లు తెలిపారు. పోషకాహారం,వడదెబ్బ తీవ్రత గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్ ఎల్ హెచ్ పి అన్వేష్,ఏఎన్ఎంలు ప్రసన్నకుమారి,కృష్ణవేణి,ఆశాలు జ్యోతి,వెంకటలక్ష్మి,సరస్వతి తదితరులు ఉన్నారు.

# మున్సిపల్ కమిషనర్ శాలువాతో సన్మానం

**- మహబూబాబాద్ కాంగ్రెస్ పార్టీ పట్టణ మహిళ అధ్యక్షురాలు... అనంతుల రాజమ్మ**



**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 7:** మహబూబాబాద్ పట్టణ మహిళ అధ్యక్షురాలు అనంతుల రాజమ్మ అధ్యక్షతన మహా–బాద్ మున్సిపాలిటీ కమిషనర్ రాజేశ్వర్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి సన్మానించడం జరిగింది. మహబూబాబాద్ పట్టణంలో ఉండబడిన 36 వార్డులలో మున్సిపాలిటీ పరిధిలో గల సమస్యల గురించి తెలియజేయడం జరిగింది. మహా–బాద్ జిల్లా సెక్రెటరీ లింగోజు సరస్వతి, 26వ వార్డు రాపాక పద్మ, మహిళ నాయకురాలు కూరపాటి శోభ రాణి తదితరులు పాల్గొన్నారు.

# పూర్తిస్థాయిలో సైనికులకు బాసటగా నిలుద్దాం: ఎమ్మెల్యే గంగుల కమలాకర్

**తొలి అక్షరం/కరీంనగర్ టౌన్, మే 07:** ప్రస్తుతం దేశ సరిహద్దుల్లో టెర్రరిజం అంతం చేయడానికి ఆపరేషన్ సింధూర్ ద్వారా జరిగిన సైనిక చర్యకు పూర్తిస్థాయిలో సైనికులకు బాసటగా నిలవాల్సిన అవసరం ఉందని కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అన్నారు. సైనిక లక్ష్య సాధనలో వారికి మనో ధైర్యం కల్పించి విజయం చేకూరాలని కోరారు. గురు వారం తన జన్మదినం సందర్భంగా ఎలాంటి వేడుకలు నిర్వహిఒచవద్దని, బ్లడ్ డొనేషన్ చేయాలని కార్యకర్తలను కోరారు.



# జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలు

**● జిల్లాను అగ్రస్థానంలో నిలిపేలా అధికారులు కృషి చేయాలి: జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి... బి రవి రాథోడ్**

తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 7: జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలులో మహబూబాబాద్ జిల్లాను అగ్ర బాగాన ఉంచాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి రవి రాథోడ్ అన్నారు.బుధవారం జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో జిల్లా వైద్యాధికారి రవి రాథోడ్ ప్రోగ్రాం అధికారులతో జరిపిన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ రానున్న రోజులలో ఎండల తీవ్రత 44 డిగ్రీల పైకి చేరే అవకాశాలు ఉన్నట్లు మహబూబాబాద్ జిల్లాలోని ప్రజలకు హీట్ వేవ్ పై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని, ఓ ఆర్ ఎస్ మరియు జింక్ కార్నర్లను ఏర్పాటు చేయాలని, జాతీయ ఉపాధి హామీ పథకం కింద పని చేసే కార్మికుల పట్ల శ్రద్ధ వహించి ఓ ఆర్ ఎస్ పాకెట్లను అందుబాటులో ఉంచాలని అన్నారు. రానున్న వర్షా కాలానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ తరపున ముందస్తుగా తీసుకోవలసిన జాగ్రత్తలపై కీటక జనిత వ్యాధులను నివారించడానికి ముందస్తుగానే యాక్షన్ ప్లాన్ తయారు చేసుకొని తదనుగుణముగా నియంత్రణ చర్యలను చేపట్టాలని ఆయన అన్నారు.అంతేకాకుండా ప్రతి మండలంలో, జిల్లాలో రాపిడ్ యాక్షన్ టీమ్ లను ఏర్పాటు చేయాలని ప్రోగ్రాం అధికారులను



ఆదేశించారు.జాతీయ క్షయ వ్యాధి నివారణ కార్యక్రమంలో భాగంగా ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రములో విధిగా తెమడ పరీక్షలు నిర్వహించి, ఒకవేళ పాజిటివ్ గా నిర్ధారణ జరిగితే పూర్తి చికిత్స ను అందించాలని తెలిపారు.మహబూబాబాద్ జిల్లాలో సిజేరియన్ కాన్పుల శాతం ఎక్కువగా ఉందని ఆందోళన వ్యక్తపరుస్తూ తల్లుల సమావేశంలో సాదారణ ప్రసవాలపై అవగాహన కల్పించాలని, దానికి తగినట్లుగా గర్భిణిగా ఉన్నప్పుడు యోగా నేర్పించాలని ముఖ్యంగా మొదటి సారి గర్భం దాల్చిన స్త్రీల యొక్క ఇంటిలోని పెద్దవారికి సాదారణ ప్రసవం వల్ల కలిగే లాభాల పైన అవగాహన కలిగి%శీ%చాలని అన్నారు.అనంతరం ఫార్మసీ అధికారులు, ల్యాబ్ టెక్నీషియన్, డాటా ఎంట్రీ ఆపరేటర్ ల తో నిర్వహించిన సమావేశములో ఆయన మాట్లాడుతూ డాక్టర్లు చికిత్స మాత్రమే రాస్తారని, మందులు ఇవ్వాల్సిన బాద్యత, గడువు ముగిసిందా లేదా చూసుకోవాలిసిన బాద్యత ఫార్మసీ అధికారులదేనని ఆయన అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పనిచేసే ల్యాబ్ టెక్నీషియన్ లు ప్రతి రోజు వారి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అవసరమైన వారికి రక్త పరీక్ష శాంపిల్స్ తీసి జిల్లాలోని





టీ హబ్ కి పంపించి వారి రిపోర్ట్ లు సకాలములో అందే విదంగా చూడాలని ఆయన తెలిపారు. డాటా ఎంట్రీ ఆపరేటరులు విధిగా ప్రతి ఆరోగ్య కార్యక్రమం రిపోర్ట్ లను అంతర్జాలము లో నమోదు చేయాలని తెలిపారు.ఈ సమావేశములో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ సారంగం, డాక్టర్ సుధీర్ రెడ్డి, డాక్టర్ నాగేశ్వర్ రావు, డాక్టర్ లక్ష్మినారాయణ, డాక్టర్ విజయ్ కుమార్, డాక్టర్ శ్రవణ్, డిప్యూటీ మాస్ మీడియా అధికారి ప్రసాద్, హెల్త్ ఎడ్యుకేటర్ లు రాజు, పురుషోత్తమ్, గీత, శారధ, ఎంపిహెచ్ఈఓ లు స్వామి, లోక్య, గోపిచంద్, తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ ఎన్ఎస్ హార్డికర్ జయంతి

తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే8: యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో బుధవారం రోజున సేవాదళ్ స్థాపకులు డాక్టర్ నారాయణ సుబ్బారావు హార్డికర్ 136 జయంతి సందర్భంగా జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి నందు జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో పండ్లు బ్రెడ్ పంపిణీ కార్యక్రమం జరిగింది. మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ కాంగ్రెస్ పార్టీ సమావేశంలో కాకినాడలో జరిగిన కాంగ్రెస్ సభలో సేవాదళాల్నీ ఏర్పాటు చేసి 1924 జనవరి 1న సేవాదళాన్ని హిందుస్థాన్ సేవాదళ్లాగా స్థాపించడం జరిగింది. ఇట్టి కార్యాలయం కర్ణాటకలోని ధార్వాడలో ప్రధాన కార్యాలయం ఉండేది. ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ పర్యవేక్షణలో పనిచేసేది. క్రమేనా 1929 ఆల్ ఇండియా వాలంటరీ బోర్డ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి బోర్డుకు అధ్యక్షులుగా సుభాష్ చంద్రబోస్, జనరల్ సెక్రెటరీగా ఎన్ ఎస్ హార్డికర్, బోర్డు మెంబర్లుగా జవహర్లాల్ నెహ్రూ,అన్సారి, యు రమణ రావు, శివప్రసాద్ గుప్తా, మొదలగువారు పని చేసినారు. తదనంతరం స్వాతంత్ర సమరంలో సేవాదళ్ క్రియాశీలంగా డాక్టర్ నారాయణ సుబ్బారావు కర్ర సాము కత్తి సాము శారీరకంగా దృఢంగా ఉండడానికి అనేక అనేక వ్యాయామములు నేర్పించి బ్రిటిష్ని ఎదుర్కొనటంకు తరిమికొట్టుటకు క్రియాశీలంగా సేవాదళాన్ని భారత దేశంలో ముందుకు తీసుకుపోవడాన్ని గుర్తు చేశారు మరియు మాజీ ప్రధానిపండిత్ జవహర్లాల్ నెహ్రూ ఎన్ఎస్ ఆర్డికర్ గుజరాత్



రాష్ట్రం నందు అలహాబాద్ క్యాంపు నందు శిక్షణ తీసుకున్నాడు. అనేక కార్యక్రమాలలో క్రియాశీలంగా క్యాంపులు ఏర్పాటు చేసి పార్టీ విధి విధానాలు క్రమశిక్షణ కార్యక్రమాలను దృఢంగా తయారు చేయడంలో ఎన్ ఎస్ హార్డిక్ కి సాటిలేరు. వారి గుర్తింపుని అప్పటి ప్రధానమంత్రి విపి సింగ్ 1989లో డిసెంబర్ 2న పోస్టల్ స్టాంప్ ,రెవెన్యూ టికెట్ ప్రకటించడం జరిగింది. కావున ఈ కార్యక్రమంలో రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి పిట్టల బాలరాజ్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి సేవాదళ్ వెన్నుముక లాంటిది. పార్టీని క్రమశిక్షణ రహితంగా ప్రజహితంగా కార్యక్రమాలని ముందుకు తీసుకోవడంలో క్రియాశీలంగా పార్టీకి పనిచేయాలని రాబోయే రోజుల్లో జిల్లా నందు గ్రామ స్థాయి వరకు సేవాదళాల్నీ విస్తరించాలని అని అన్నారు మరియు రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేసే విధానంలో ప్రతి ఇంటింటికి కూడా రాష్ట్రం



కాంగ్రెస్ పార్టీ విధివిధానాలని ప్రజలకు తెలియజేయుటలో ముందుండాలని అన్నారు. రాబోయే రోజుల్లో రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయ్యే వరకు విశ్రాంతి చెందవద్దని మరియు కార్యక్రమంలో ఎన్ఎస్ హార్డికర్ సేవాదళ్ చేసిన సేవలు మరుపురానివని ఆయన అడుగుజాడలో మేము పని చేయడానికి సన్నాసిద్దులమని అన్నారు.ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు సామల రవీందర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తాడూరు నరసింహ, మాజీ కౌన్సిలర్ ఈరపాక నరసింహ, డిసిసి జనరల్ సెక్రెటరీ ఎండి మజార్ ,మాజీ కౌన్సిలర్ దేవరకొండ నరసింహ చారి, ఎండి కౌసర్ శ్రీ, భువనగిరి పట్టణ సేవాదళ్ అధ్యక్షులు డాకూర్ ప్రకాష్, మరుకుల శ్రీనివాస్, టౌన్ కాంగ్రెస్ నాయకులు జి రమేష్, కాంగ్రెస్ నాయకులు ఇనగండ్ల సుధాకర్, కానుగంటి ప్రేమ్ కుమార్, రవీందర్ రెడ్డి ,ఉమేష్, ఎండి జానీ, తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ సింధూర్ దేశానికే గర్వకారణం..

**● ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో పెకిలించాలి**

**● మలిదశ తెలంగాణ ఉద్యమనాయకుడు చినూరి మధుకర్ రజక**



తొలి అక్షరం/నెల్లికుదురు/మే 7: ఆపరేషన్ సిందూరు దేశానికే గర్వకారణమని బి ఆర్ ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు,తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకుడు చినూరి మధుకర్ రజక అన్నారు.భారత సైనికులు ఆపరేషన్ సిందూర్ ద్వారా చేపట్టే చర్యలను అభినందిస్తూ, బుధవారం ఆయన తొలి అక్షరం ప్రతినిధితో మాట్లాడుతూ, ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో పెకిలించాలని, భారత్ చేపట్టిన ఆపరేషన్స్ సింధూర్ దేశానికే గర్వకారణమని ఆపరేషన్ సింధూర్ మొదలుపెట్టడం భారత ప్రభుత్వాన్ని ప్రశంసిస్తూ అభినందించారు.ఉగ్రవాదాన్ని రూపు మాపే విధంగా లష్కర్ ఏ తోయిబా ప్రధాన కార్యాలయాలను లక్ష్యంగా చేసుకుని భారత సైనికులు చేపట్టిన ఆపరేషన్స్ సింధూర్ ను ఆయన సంపూర్ణంగా అభినందించారు. ముష్కరుల చర్యలకు ఇది తగిన గుణపాఠం అని ఇంకా చాలా గుణపాఠాలు ఉగ్రవాద ప్రేరేపిత పాకిస్తాన్ కు నేర్పించాలని ఆయన భారత ప్రభుత్వాన్ని కోరారు. దేశ ప్రజలు ఇంకా ప్రపంచంలోని అనేక మెజార్టీ దేశాలు భారత్ నిర్ణయం వెంట మద్దతుగా నిలిచాయని ఆపరేషన్ సింధు పరిపూర్ణంగా విజయం సాధిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.యుద్ధం అనివార్యమైనప్పుడు కచ్చితంగా భారత్ యుద్ధ నీతితోనే పాకిస్తాన్ దేశానికి సమాధానం చెబుతుందని తను ఆశిస్తున్నట్లు తెలిపారు. ఉగ్రవాద స్థావరాలను మట్టు పెట్టినందుకు ఆర్మీ జవానులను అభినందిస్తూ ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత

**● బీఆర్ఎస్ యువ నాయకుడు వై. మురళీకృష్ణ యాదవ్ ● జిల్లేడు చౌదరిగూడ మండల కేంద్రంలో గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కోఆర్డినేటర్ వినోద్ నాయక్‌కు ఘన సన్మానం**

తొలి అక్షరం/షాద్ నగర్, మే 07: పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అని బీఆర్ఎస్ యువ నాయకుడు వై. మురళీకృష్ణ యాదవ్ అన్నారు. గ్రీన్ ఇండియా చాలెంజ్ జిల్లేడు చౌదరిగూడ మండల కోఆర్డినేటర్ గా చింతకుంట తండాకు చెందిన పాత్లవత్ వినోద్ నాయక్ నియమితులైన సందర్భంగా చౌదరిగూడ మండల కేంద్రంలో పాత్లవత్ వినోద్ నాయక్ ను ఘనంగా సన్మానించిన అనంతరం మాట్లాడారు. మారుతున్న వాతావరణానికి అనుగుణంగా పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన అవసరం మానవాళిపై ఉందని, క్షేత్రస్థాయిలో పర్యావరణం పై అన్ని వర్గాల ప్రజలకు అవగాహన కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వాలపైన.స్వచ్ఛంద సంస్థల పైన, పర్యావరణ ప్రేమికుల పైన ఉందని అభిప్రాయపడ్డారు. మాజీ సీఎం కేసీఆర్ పాలనలో తెలంగాణ హరితహారం అనే కార్యక్రమాన్ని చేపట్టి అడవుల శాతాన్ని పెంచారని, ఆ ఘనత కేసిఆర్ కు దక్కిందని గుర్తు చేశారు. పార్టీలకతీతంగా అనువైన ప్రతి చోట మొక్కలను పెంచాలని, పర్యావరణ పరిరక్షణ కోసం గ్రీన్ చాలెంజ్ ఇండియా అనే పేరుతో మాజీ ఎంపీ సంతోష్ కుమార్ కృషి చేయడం అభినందనీయమని, ఆయనకు తోడుగా మనమందరం నిలవాలని కోరారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు హాఫీజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నాయకులు నటరాజ్, నర్సింగరావు, బాబు రావు, సత్య ప్రమోద్, జబ్బార్, అక్రమ్, రామచంద్రయ్య, గుండు అశోక్, ఇస్మాయిల్, మల్లేష్, నర్సింలు, పాండు, జహంగీర్, రాంచరణ్, ఆంజనేయులు, శివరాజ్, అసిఫ్, చందు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



## డిప్యూటీ డైరెక్టర్‌గా పదోన్నతి పొంది బదిలీ పై వెళ్తున్న ఏ.డి రాజరత్నం

**- రాజారత్నంను సన్మానించిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్**



తొలి అక్షరం/షాద్ నగర్, మే 07: రంగారెడ్డి జిల్లా,షాద్ నగర్ లో 2018 నుండి ఏడీఏ గా విధులు నిర్వహిస్తున్న రాజరత్నంకు పదోన్నతి లభించింది. డిప్యూటీ డైరెక్టర్ గా పదోన్నతి రావడంతో అగ్రికల్చర్ టెక్నాలజీ మేనేజ్మెంట్ ఏజెన్సీ(ఆత్మ) పీడీ గా నారాయణ పేట జిల్లాకు బదిలీ పై వెళ్తున్న రాజారత్నం ను షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ ఆయన ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...రాజరత్నం సౌమ్యుడిగా పేరు తెచ్చుకొని నియోజకవర్గ లో సుదీర్ఘ కాలం పని చేసి రైతుల మన్ననలు పొందారు అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ ఛైర్మన్ బాబర్ అలీ ఖాన్, కొందుర్గ్ మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నవీన్, కరుణాకర్, భరత్,వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఐకెపి కేంద్రాన్ని పరిశీలించిన రామన్నపేట ఎమ్మార్వో లాల్ బహదూర్



తొలి అక్షరం/రామన్నపేట/మే 7:రామన్నపేట మండల కేంద్రంలో ఉన్న వ్యవసాయ మార్కెట్ ప్రాంగణంలో ఉన్న ఐకెపి కేంద్రాన్ని రామన్నపేట ఎమ్మార్వో లాల్ బహదూర్ పర్యటించి రికార్డులను పరిశీలించినారు అనంతరం రైతులతో మాట్లాడుతూ రైతులకు కావాల్సిన సౌకర్యాలు అన్ని ప్రభుత్వం కల్పిస్తుంది రైతుల కావలసిన అన్ని రకాల సౌకర్యాలు సిబ్బంది కల్పించాలని రైతులను ఎలాంటి ఇబ్బందులకు గురి చేయరాదని తెలిపినారు రైతులు మాచర్ వచ్చే విధంగా వారి వడ్లను చూసుకోవాలని తూనికల కొలతల్లో ఎలాంటి అవకతవకలు జరిగిన సిబ్బంది రైతుల పట్ల దురుసుగా ప్రవర్తించిన సౌకర్యాలు కల్పించలేక పోయిన అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపినారు

## ఘనంగా వాసవి మాత జయంతి ఉత్సవాలు



తొలి అక్షరం/గంగాధర. మే 7: కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలోని మధురానగర్ లో గంగాధర మండల ఆర్యవైశ్య సోదరులు అందరు కలిసి శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించినారు. వాసవి మాత ఊరేగింపు తో పాటు భజన కార్యక్రమం చేస్తూ కోలాటాలు ఆడుకుంటూ అంగరంగ వైభవంగా జరిపినారు ఇట్టి కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసినారు.

## మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షుడుగా పూదరి తిరుపతి పటేల్ ఎన్నిక

తొలి అక్షరం/రామడుగు, మే 0 7: రామడుగులోని షానగర్ గ్రామంలో ని లక్ష్మీ గార్డెన్ ఫంక్షన్ లోఎన్నికలు జరిగాయిరామడుగుమండల అధ్యక్షులుగా పూదరి తిరుపతి పటేల్ ప్రధాన కార్యదర్శి సైన్లనర్సింగం పటేల్ఉపాధ్యక్షులుగా జంగిలి రాజమౌళి పటేల్ ఉప్పు రామ్ కిషన్ పటేల్ ఆర్గనైజింగ్ సెక్రటరీతోటకృష్ణపటేల్ కోశాధికారి ఎనుమట్ల పవన్ సంయుక్త కార్యదర్శి ఉప్పు జలపతికార్యవర్గ సభ్యులు ఉప్పు మధు, మనీష్ కనకం ఉకు లక్ష్మణ్ మార్గొండ నర్సింగా పటేల్..





## చేవెళ్ళ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),మే7:** చేవెళ్ళ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పామేన భీమ్ భరత్ అధ్యక్షతన ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర అబ్జర్వర్,ఇన్చార్జిగా రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి,సంతోష్ కుమార్, దార సింగ్,రంగా రెడ్డి జిల్లా అధ్యక్షులు,రాష్ట్ర టీయూఎఫ్ఐడీసీ చైర్మన్ చల్లా నరసింహ రెడ్డి,జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమ చేవెళ్ళ నియోజకవర్గం కో ఆర్డినేటర్ గుత్తా అమిత్ రెడ్డి పాల్గొని చేవెళ్ళ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ వారి సమస్యల పరిష్కారం కోసం కార్యకర్తలకు సీనియర్ నాయకులకు దిశ నిర్దేశం చేశారు.రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయోత్సవం కోసం కృషి చేయాలన్నారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు పతకాలు ప్రజల్లోకి తీసుకెళ్ళాలి అని కోరారు.ఇందిరమ్మ కమిటీ లలో జరిగిన లోపాలను పరిష్కరిస్తామని హామీ ఇస్తూ జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం ప్రతి గ్రామాలలో నిర్వహించాలి అని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరి సతీష్, రాష్ట్ర కాలుష్య నియంత్రణ బోర్డు సభ్యులు సత్య నారాయణ రెడ్డి,సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్ రెడ్డి,టీపిసిసి వైస్ ప్రెసిడెంట్ జనార్ధన్ రెడ్డి, బలవంత రెడ్డి,గ్రంథాలయ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, చేవెళ్ళ వైస్ ప్రెసిడెంట్ ఆగి రెడ్డి, చేవెళ్ళ పిఎసిఎస్ చైర్మన్ డీవీఆర్,యూత్ కాంగ్రెస్ నాయకులు పెంటరెడ్డి, కాంగ్రెస్ పార్టీ చేవెళ్ళ నియోజక వర్గం అన్ని మండల పార్టీ అధ్యక్షులు మానయ్య, జనార్ధన్ రెడ్డి , వెంకటయ్య, చంద్రశేఖర్, వీరేందర్ రెడ్డి, మైనారిటీ కన్వీనర్ అశ్వక్, చేవెళ్ళ మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్లు మున్సిపల్ పార్టీ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మహిళా ప్రెసిడెంట్స్, ఎస్టీ, ఎస్సీ, బీసీ, మైనారిటీ అధ్యక్షులు , మహిళా కాంగ్రెస్ నాయకురాళ్ళు , యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, మండల అధ్యక్షులు, ఎన్ఎస్యూఐ ఇతర అనుబంధ అధ్యక్షులు, మైనారిటీ విభాగాల అధ్యక్షులు, మార్కెట్ కమిటీ చైర్మన్లు, డైరెక్టర్లు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, జడ్పిటిసిలు, మాజీ ప్రజా ప్రతినిధులు,సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొని ఈ సమావేశాన్ని విజయవంతం చేశారు.

## దళితుల భూముల్లో గోదాముల నిర్మాణం ఆపండి

**తొలి అక్షరం/వనపర్తి :** పెద్దమందడి మండలంలోని మోజర్ల గ్రామంలో సర్వే నెంబర్ 331లో నూతనంగా నిర్మించే గిడ్డంగుల గోదాం నిర్మాణాన్ని ఆపాలని మోజర్ల గ్రామ దళితులు బుధవారం తాసిల్దార్ సరస్వతికి వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ...2023 సం. లో అక్కడే కేంద్రీయ విశ్వవిద్యాలయం నిర్మించాలని ప్రయత్నించినప్పటికీ అప్పటి కలెక్టర్ యాశ్విన్ భాషాకి దళితుల భూముల్లో నిర్మించొద్దని వినతి పత్రం ద్వారా వివరించినప్పటికీ వారు విరమించారు. కానీ నేడు తతంగంతో ఈ మధ్యకాలంలో అక్కడ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా గిడ్డంగుల గోదాంలను నిర్మించాలని మంగళవారం సర్వే చేస్తుండగా దళిత రైతులు అడ్డుకోవడం జరిగింది.ఈ గోదాం నిర్మాణం చేపట్టవద్దని వినతిపత్రం ద్వారా ఎమ్మార్వోకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో దళిత పెద్దలు, రైతులు పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

**తొలి అక్షరం/మల్దకల్ మే 7:** జోగులంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం శేషంపల్లి గ్రామ సమీపంలోని నెట్టెంపాడు కాలువ దగ్గర రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు అయిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. అమరవాయి గ్రామం నుండి దేవర ఉత్సవాలు ముగించుకొని బింగిదొడ్డి గ్రామానికి చెందిన నర్సింలు మోటార్ సైకిల్ పై బింగిదొడ్డికి వెళుతుండగా ఐజ నుండి గద్వాలకి వెళుతున్న మ్యాక్స్ క్యాబ్ ఢీకొని వ్యక్తికి గాయాలయ్యాయి.108 అంబులెన్స్ వాహనంలో గద్వాల ప్రభుత్వ చికిత్స నిమిత్తం తరలించినట్లు పోలీసులు తెలిపారు.



## దేశ సమగ్రత కోసం జరిగే యుద్ధంలో మేము మీ వెంటే ..!

- శాసనసభ వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు
- షాద్ నగర్ నియోజకవర్గ పర్యటనలో స్పష్టీకరణ
- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తో కలిసి పలు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల పర్యటన







**తొలి అక్షరం/షాద్ నగర్, మే 07:** దేశంలో శాంతి సామరస్యాన్ని కాపాడుతూ.. దేశ రక్షణ కోసం జరుగుతున్న యుద్ధానికి తప్పకుండా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుందని రాష్ట్ర ప్రజలు అందరూ భారత ప్రభుత్వం వెంటనే ఉంటారని తెలంగాణ రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గంలోని నందిగామ, కొత్తూరు ఉమ్మడి మండలాల్లో స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో చేపట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా మీడియాతో మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. పాకిస్తాన్ పై ఆపరేషన్ సింధూర్ చేపట్టిన పరాక్రమానికి తమ సహకారం ఎల్లవేళలా ఉంటుందని అన్నారు. ఎంతో సాహసోపేతంగా ఆర్మీ జవానులు చేపట్టిన ఈ కార్యక్రమం ఎంతో గొప్పదని అన్నారు. కోట్లాదిమంది భారతీయులు భారత్ వెంట అండగా నిలుస్తారని ఆయన అన్నారు. దేశ సమగ్రత కాపాడడం కోసం జరుగుతున్న ఈ యుద్ధంలో తమ పార్టీ అధినేత రాహుల్ గాంధీ సంఘీభావం ప్రకటించారని ఆయన వెంట తాము కూడా దేశ రక్షణలో భాగస్వాములు అవుతామని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. దేశంలో రాజకీయాల పరంగా సిద్ధాంతాల పరంగా వేరు అయినప్పటికీ దేశ సమగ్రతను శాంతి సామరస్యాన్ని కాపాడడానికి తామందరం ముందుగా భారతీయులమే అని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ఈ ప్రయత్నంలో అందరం అండగా నిలుస్తామని స్పష్టం చేశారు. అనంతరం స్థానిక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల గురించి మాట్లాడుతూ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో నియోజకవర్గ సర్వతో ముఖాభివృద్ధి చెందుతుందని ప్రభుత్వ సహాయ సహకారాలు ఈ నియోజకవర్గానికి ఎల్లవేళలా అండగా ఉంటాయని తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనలు ప్రారంభోత్సవాల్లో పాల్గొన్నందుకు సంతోషంగా ఉందని అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్న ప్రజాప్రతినిధులకు స్థానికులకు ఆయన ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## సైనికులరా మేమంతా మీ వెంటే

- జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శంతన్ రామరాజు

**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 07:** సైనికులరా మేమంతా మీ వెంటే అని జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శంతన్ రామరాజు అన్నాడు. పహెల్గాం ఉగ్ర దాడులను నిరసిస్తూ భారత సైన్యం పాక్ పై దాడి చేసిన సందర్భంగా మహబూబాబాద్ లో భారీ ర్యాలీ తీశారు. మహిళలు సింధూరం తో ముందు నడిచారు. బాణసంచా కాల్చుతూ త్రివర్ణ పతాకం చేబూని ఉగ్రవాదులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈసందర్భంగా శంతన్ రామరాజు మాట్లాడుతూ ఆపరేషన్ సింధూర్ పేరుతో భారత ప్రభుత్వం నిర్వహించిన సైనిక వైమానిక దాడులను స్వాగతిస్తున్నామని అన్నాడు. కాళ్ల పారాణి ఆరకుండానే వాళ్ళ కళ్ళ ఎదుట భర్తలను చంపి తమ రాక్షసత్వాన్ని చటుకున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈదుశ్చర్యకు ఖండిస్తూ కల్నల్ సోఫియా ఖురేషి అనే ఒక మహిళ నాయకత్వంలో పాకిస్తాన్ పై దాడి చెయ్యడం ప్రాధాన్యతను సంతరించుకుందని హర్షం వ్యక్తంచేశారు. కేంద్రప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం పట్ల మహిళాలోకం సంతోషం వ్యక్తం చేస్తోందన్నాడు. చైనా అండతో ఉగ్రవాదులను పెంచి పోషిస్తున్న పాకిస్తాన్ కు ఈరోజు నిన్న అర్ధ రాత్రే కాలరాత్రి అయిందన్నాడు. ఏదేమైనా పాక్ ఆక్రమిత కశ్మీర్ ను జయిస్తేనే పాకిస్తాన్ కు బుద్ధి వస్తుందన్నాడు. ఇకముందు పాకిస్తాన్ తో దీర్ఘకాలిక యుద్ధం జరిగినా కూడా దేశంలోని ప్రజలంతా కులమత ప్రాంతాల కతీతంగా సైనికులకు అండగా ఉండాలని సూచించాడు. ప్రపంచ దేశాల మద్దతు కూడా మనకు అండగా ఉండడం సంతోషకారమన్నాడు. దేశంపై జరిగే దాడిని ప్రతి బిగరతియుడు కలసికట్టుగా వ్యతిరేకించాలని పిలుపునిచ్చాడు.ఇంకా ఈకార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ పర్కాల రవీందర్, నాసర్,పిట్టల రాము, సాగర్, ఆవేత్ కుమార్, నారాయణ్ సింగ్, శరత్, శ్రీమన్, బాలరాజు, పిట్టల శ్రీకాంత్, మల్లేష్, అన్నంగి రవి పాల్గొన్నారు.




## ఆపరేషన్ సింధూర్‌కి మద్దతుగా గూడూరు సందీప్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ



**తొలి అక్షరం/నర్సంపేట మే 6:** నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ ఆధ్వర్యంలో పహల్గంఉగ్ర దాడికి ప్రతీకారంగా, ఆక్రమిత కాశ్మీర్ పాకిస్తాన్ లోని ఉగ్రవాద మూలాలైన 9 ఉగ్రవాద శిబిరాలపై భీకర దాడి చేసిన సందర్భంగా ఆపరేషన్ సిందూర్ పేరిట భారత్ చేపట్టిన ఎదురుదాడికి మద్దతు పలుకుతూ..భారతీయ జనతా పార్టీ నర్సంపేట తరపున వరంగల్ రోడ్ చౌరస్తా నుంచి జయలక్ష్మి సెంటర్ వరకు ఈ బైక్ ర్యాలీ నిర్వహించి సంబరాలలో పంచుకొని ఘనంగా నిర్వహించి, పాకిస్తాన్ భూభాగంపై ఉన్న ఉగ్రవాదులను మట్టుబెట్టిన భారతసైన్యానికి కృతజ్ఞతలు తెలియజేస్తు మా ప్రధాని నరేంద్ర మోదీ చిటికెన వేలుని కూడా తాకలేరు పాకిస్తాన్ మొత్తం కలిసిన మా భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ హయాంలో మోడీకి చెప్పుకోపో అన్నారు కదరా ఇప్పుడు ఏమైంది మోడీ గురి పెడితే ఎలా ఉంటుందో చూసారా 100 మందికి పైగా ఉగ్రవాదులను హతం చేసిన ఆపరేషన్ సింధూర్ లో భాగంగా నరేంద్ర మోడీకి,త్రివిధ దళాలకు,ఆర్మీ సైన్యానికి నర్సంపేట భారతీయ జనతా పార్టీ తరపున ప్రత్యేక, కృతజ్ఞతలు తెలియజేయడంజరిగింది. ఈకార్యక్రమంలో... పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచందర్ రెడ్డి, సీనియర్ నాయకులు టాకూర్ రవీందర్ సింగ్ (చిన్న), గోలి యుగేందర్, జిల్లా కౌన్సిల్ మెంబర్ పొదిల రామచందర్,గంగిడి మహేందర్ రెడ్డి,బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్, నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శిలు కందికొండ శ్రీనివాస్, సూత్రపు సరిత సీనియర్ నాయకులు మల్యాల సాంబమూర్తి, పోనుగోటి రవీంద్ర చారి, నూనె రంజిత్,బుసాని సుదర్శన్,బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు ఠాకూర్ విజయ్ సింగ్,వరంగంటి రాజ్ కుమార్, కాసుల నాగేంద్రబాబు,కార్యదర్శి సామల ప్రవీణ్ కుమార్,చేను నరేష్, ముత్యాల శ్రీనివాస్,ఎస్టి మోర్చా నాయకులు బానోతు రాజేందర్,బీజేవైఎం ఉపాధ్యక్షుడు శ్రీనివాస్,బీజేవైఎం కార్యదర్శి చిలువేరు అన్వేష్, చొప్పరి రాజేష్, బట్టు మదన్,తండా శ్రీనాథ్, దుంకోజు మహేష్,బుర్ర శ్రీకాంత్, పోతురాజు కార్తీక్, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

## కాంప్రెన్సివ్ అబార్షన్ కేర్ శిక్షణ శిబిరమును సందర్శించిన డిఎంఎచ్ఓ డా.బి సాంబశివరావు



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),మే7:** సికేఎం హాస్పిటల్ వరంగల్ లో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులకు నిర్వహిస్తున్న కాంప్రెన్సివ్ అబార్షన్ కేర్ శిక్షణ శిబిరమును జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు సందర్శించారు.అక్కడి ఆర్ ఎమ్ఓ డాక్టర్ మురళి,సిబ్బందితో కలిసి శిక్షణ వసతులను సికేఎం ఆసుపత్రి పరిసరాలను పరిశీలించడం జరిగినది.అనంతరం ఆకస్మికంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గీసుకొండ పరిధిలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు ధర్మారం,ఉకల్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రము సంగెంలో పర్యటించి వైద్యాధికారులను,వైద్య సిబ్బంది ప్రజలకు అందించవలసిన సేవల గురించి, సమయపాలన గురించి వివరించడం జరిగింది.ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని మాతా శిశు సంరక్షణ, ప్రభుత్వ హాస్పిటల్ లో డెలివరీలు, వ్యాధి నిరోధక టీకాలు, అందించాలని కోరారు.అనవసరమైన శస్త్రచికిత్సలు చేయకుండా సాధారణ ప్రసవాలు జరిగేటట్లు ప్రోత్సహించాలి అని సూచించారు. సంక్రమిత వ్యాధులు,అసంక్రమిత వ్యాధులు నిర్ధారణ పరీక్షలు చేయించి తగు చికిత్సలు అందించాలని జాగ్రత్తలు తెలిపారు.క్యాన్సర్, పాలియాటివ్ కేర్ సర్వేలో గుర్తించిన వారికి సేవలు అందించాలని అన్నారు.ప్రజలు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సూచనలు పాటిస్తూ ఆరోగ్యంగా ఉండడానికి ప్రయత్నం చేయాలని తెలిపారు.ఏమైనా ఆరోగ్య సమస్యలు వచ్చినట్లయితే వెంటనే వైద్య సిబ్బంది ద్వారా తగు చికిత్సలు తీసుకోవాలని జాగ్రత్తలు తెలిపారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మరియు పల్లె దవఖానాలు ప్రజల ఆరోగ్య అవసరాలకు నిర్మించినారు.కాబట్టి సిబ్బంది సమయపాలన పాటించి ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించాలని అన్నారు.వైద్యాధికారులు,సిబ్బంది ప్రజలకు అందించవలసిన సేవల గురించి సిబ్బంది విధుల గురించి తగిన సూచనలు చేయడం జరిగినది. సమయపాలన పాటించని ఉద్యోగులపై చర్యలు ఉంటాయని అన్నారు.ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నది కాబట్టి ఎండాకాలంలో వచ్చే ఆరోగ్య సమస్యలు నీళ్ల విరోచనాలు, బంక విరోచనాలు, అంటువ్యాధులు, వడదెబ్బ గురించి ప్రజలలో అవగాహన కల్పించాలని ఎండ దెబ్బకు గురి అయిన వారికి ప్రథమ చికిత్స చేయాలని ఎలాంటి వ్యాధులకు గురి అయిన వెంటనే వారికి తగిన చికిత్సలు అందించాలని కోరారు.ఎండాకాలంలో ప్రతి ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలలో మరియు ఆరోగ్య కేంద్రాలలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఓఆర్ఎస్ కార్నర్ పెట్టాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు సికేం హాస్పిటల్ ఆర్ఎంవోలు డాక్టర్ మురళి డాక్టర్ సత్యజిత్,డాక్టర్ వంశీకృష్ణ , పల్లె దావకాన డాక్టర్లు,ఎల్డి కంప్యూటర్ నాగరాజు, మరియు వైద్య సిబ్బంది మొదలగు వారు పాల్గొన్నారు.





## బాలీవుడ్ అమీర్‌తో అల్లు అర్జున్ భేటీ

బాలీవుడ్ అగ్ర కథానాయకుడు ఆమిర్ ఖాన్‌ను అల్లు అర్జున్ కలిశారు. ముంబయిలోని ఆమిర్ నివాసానికి వెళ్లిన బన్నీ ఆయనతో కలిసి కొంత సమయం ముచ్చటించారు. ప్రస్తుతం ఈ ఫొటో వైరల్ అవుతుండగా.. అభిమానులు వీరిద్దరి కాంబినేషన్‌లో సినిమా వస్తుందేమోనని ఆశిస్తున్నారు. ఇటీవల ఆమిర్‌ఖాన్ మాట్లాడుతూ తన డ్రీమ్ ప్రాజెక్ట్ 'మహా భారతం' గురించి తెలిపారు. అందులో అగ్ర కథానాయకులు భాగం కానున్నట్లు- చెప్పారు. దీంతో బన్నీ ఈ ప్రాజెక్ట్ లో నటించనున్నారా అనే సందేహాలు వస్తున్నాయి. ప్రస్తుతం అట్లీ- సినిమాతో బిజీగా ఉన్నారు అల్లు అర్జున్. ఇందులో ఆయన ద్విపాత్రాభినయంలో నటించనున్నట్లు- వార్తలు వస్తున్నాయి. ప్రస్తుతం దీని ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. ఇందులో అత్యాధునిక సాంకేతికతను ఉపయోగించనున్నారు. దీనికోసం అట్లీ, అల్లు అర్జున్ లాస్ ఏంజెలెస్‌లోని ప్రముఖ వీఎఫ్‌ఎక్స్ సంస్థను ఇటీ-వల సంప్రదించారు. ఇందులో హాలీవుడ్ తరహాలో విజువల్స్ ఉండనున్నట్లు- తెలిపారు.

## ఓటిటిలోకి వచ్చేస్తున్న నితిన్ రాబిన్‌హుడ్




'సంక్రాంతి వస్తున్నాం', తదితర చిత్రాలను ఒకే సమయంలో అటు- ఛానల్‌లో, ఇటు- ఓటీటీలోకి తీసుకొచ్చింది 'జీ 5' సంస్థ. ఇప్పుడు 'రాబిన్‌హుడ్' విషయంలోనూ అదే ఫాలో అవుతోంది. మే 10న సాయంత్రం 6 గంటలకు ఈ సినిమా 'జీ తెలుగు' ఛానల్‌లో ప్రసారం కానుందని సోషల్ మీడియా వేదికగా ప్రకటించింది. నితిన్, శ్రీలీల జంటగా వెంకీ కుడుముల తెరకెక్కించిన చిత్రం 'రాబిన్‌హుడ్'. ఆస్ట్రేలియా క్రికెటర్ డేవిడ్ వార్నర్ ఈ సినిమాతోనే తెరంగేట్రం చేసిన సంగతి తెలిసిందే. మార్చి 28న థియేటర్లలో విడుదలైందీ సినిమా. రామ్ అలియాస్ రాబిన్‌హుడ్ (నితిన్) ఎవరూ లేని అనాథ. తనలాంటి తోటి పిల్లలతో కలిసి ఓ అనాథ శరణాలయంలో ఆశ్రయం పొందుతుంటాడు. ఆకలి, అవసరాల కోసం నేరాలబాట పట్టిన రామ్.. తెలివిగా చోరీలు చేస్తూ అనాథ శరణాలయాలకు అండగా నిలుస్తుంటాడు. పెరిగి పెద్దయ్యాక కూడా అదే బాటలో అతడి ప్రయాణం కొనసాగుతుంది. బంగారం చోరీ కేసులో ఐపీఎస్ అధికారి విక్టర్ వర్ఘీస్ (షైన్ టామ్ చాకో) చేతికి చిక్కినట్లే చిక్కి త్రుటిలో తప్పించుకున్న రామ్, కొన్నాళ్ల తర్వాత నేరాలబాట వీడి ఉద్యోగం చేయాలనుకుంటాడు. అలా జాన్ సున్నిపెంట అలియాస్ జాన్ స్నో (రాజేంద్రప్రసాద్) నడుపుతున్న ఇండియాస్ నంబర్‌వన్ సెక్యూరిటీ- ఏజెన్సీలో చేరి, ఆస్ట్రేలియా నుంచి వచ్చిన నీరా వాసుదేవ్ (శ్రీలీ) రక్షణ బాధ్యతల కోసం రంగంలోకి దిగుతాడు. అసలు ఎవరీ నీరా వాసుదేవ్? ఆమె ఇండియాకి ఎందుకొచ్చింది?అంతర్జాతీయ స్థాయిలో వ్యాపారం చేస్తున్న డ్రగ్ మాఫియా ఆమెని ఎందుకు టార్గెట్ చేసింది?అపాయంలోఉన్న నీరా వాసుదేవ్‌కి రామ్ రక్షణ కల్పించాడా లేదా?అనేది మిగతా కథ.

## వినోదాత్మక చిత్రం సింగిల్

**- నవ్వించడం కష్టమన్న నటి కేతిక శర్మ**




'ఆద్యంతం వినోదంతో నిండిన సినిమా 'సింగిల్'. ఈ చిత్రం చూస్తున్నంత సేపు మనస్ఫూర్తిగా నవ్వుకుంటూనే ఉంటారని అంటోంది నటి కేతిక శర్మ. శ్రీవిష్ణు జంటగా నటించిన ఈ చిత్రాన్ని కార్తీక్ రాజు తెరకెక్కించారు. ఇవానా మరో కథానాయిక. ఈ సినిమా ఈనెల 9న థియేటర్లలోకి రానుంది. ఈ నేపథ్యంలో కేతికహైదరాబాద్‌లో విలేకర్లతో చిత్ర విశేషాలు పంచుకుంది. గీతా ఆర్ట్స్ సంస్థలో చేయాలని ఎప్పటి నుంచో నా కోరిక. అది ఈ సినిమాతో నెరవేరినందుకు ఆనందంగా ఉంది. నేను ఈ కథ వింటున్నంత సేపు నవ్వుతూనే ఉన్నా. ఇది పూర్తిగా రొమాంటిక్ కామెడీ ఎంటర్టైనర్‌గా ముస్తాబైంది. దీంట్లో ప్రేమకథ కూడా చాలా ఆసక్తికరంగా ఉంటుంది. ఇందులో నేను పూర్వా అనే పాత్రలో కనిపిస్తాను. తను చాలా ప్రాక్టికల్‌గా ఉండే అమ్మాయి. ఈ కథలో ఎమోషన్ తన పాత్ర ద్వారానే వస్తుంది. ఈ పాత్ర అందరికీ కనెక్ట్ అయ్యేలా ఉంటుందని తెలిపింది. ఈ చిత్ర విషయంలో కామెడీ నాకు చాలా కష్టంగా అనిపించింది. ఎందుకంటే వినోదం పండించడం అంత తేలికేం కాదు. అందులోనూ కామెడీ టైమింగ్ విషయంలో శ్రీవిష్ణును మ్యాచ్ చేయడం మరింత కష్టం. ఈ సినిమాలో ఇంటర్వెల్ ఎపిసోడ్ చాలా సవాల్‌గా అనిపించింది. ప్రేక్షకులు పొట్టచెక్కలయ్యేలా నవ్వుకునేలా కార్తీక్ ఈ చిత్రాన్ని రూపొందించారని చెప్పింది. రాబిన్‌హుడ్'లోని నా ప్రత్యేక గీతం 'అదిదా సర్‌ప్రైజ్'కు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన రావడం సంతోషాన్నిచ్చింది. అయితే ఆ పాట విషయంలో తలెత్తిన వివాదం నుంచి ఓ విషయం నేర్చుకున్నా. భవిష్యత్తుల్లో అలాంటి పాటలు చేసేటప్పుడు స్టెప్పుల విషయంలో మరింత జాగ్రత్త వహించాలని నిర్ణయించుకున్నా. ప్రస్తుతం నేను హిందీలో ఓ సినిమా చేస్తున్నా. అలాగే తమిళ తెలుగు ద్విభాషా చిత్రం ఒకటి చేస్తున్నా. మరికొన్ని సినిమాలు లైనప్‌లో ఉన్నాయి. వాటి వివరాల్ని త్వరలో ప్రకటిస్తారని కేతిక తెలిపింది.

## రాణి అహల్యాబాయి జీవిత చరిత్ర


**- చిత్రం తీస్తామని వెల్లడించి మహా సిఎం**

ఇప్పటికే ఎంతోమంది ధీరుల బయోపిక్‌లు ప్రేక్షకులను ఆకట్టుకున్న క్రమంలో తాజాగా మరాఠీ రాణి అహల్యా బాయి హోల్కర్ జీవితం తెరకెక్కనుంది. ఆమె జీవితగాథ ఆధారంగా సినిమా తీయనున్నట్లు- మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడణవీస్ ప్రకటించారు. రాణి అహల్యా బాయి హోల్కర్ 300వ జయంతిని పురస్కరించుకొని మహారాష్ట్ర రాష్ట్రమంతటా కొన్ని ప్రాజెక్ట్‌లకు శ్రీకారం చుట్టింది. అలానే ఆమె జీవితం ఎంతోమందికి స్ఫూర్తి అని అందుకే సినిమాగా ప్రేక్షకుల కు అందించాలని నిర్ణయించుకున్నట్లు- సీఎం తెలిపారు. దీనిపై ఇప్పటికే చర్చలు ప్రారంభ మైనట్లు వెల్లడించారు. మరాఠీతో పాటు ఇతర భాషల్లోనూ ఈ సినిమా విడుదల చేయనున్నట్లు చెప్పారు. దూరదర్శన్, ఇతర ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లలోనూ రాణి అహల్యా బాయి హోల్కర్ బయోపిక్ అందుబాటులో ఉండేలా చూస్తామని అన్నారు.ఇటీవలే మరాఠా యోధుడు శంభాజీ మహారాజ్ వీరగాథ 'ఛావా' ప్రేక్షకుల ముందుకువచ్చి భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. విక్కీ కౌశల్ ప్రధాన పాత్రలో నటించిన ఈ సినిమా విడుదలైన అన్ని భాషల్లోనూ బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. ఎన్నో రికార్డులను తన ఖాతాలో వేసుకున్న 'ఛావా' ప్రస్తుతం నెట్‌ఫ్లిక్స్ వేదికగా అందుబాటు-లో ఉంది.



## తెలుగు వెబ్ సీరిస్‌లోకి కోవై సరళ

లేడీ కమెడియన్ ఎవరంటే ఠక్కున గుర్తొచ్చే పేరు కోవై సరళ. అప్పట్లో ఇండస్ట్రీలో ఆమె పేరు మారుమోగింది. ముఖ్యంగా బ్రహ్మానందం, కోవై సరళ జోడికి ప్రత్యేకంగా ఫ్యాన్స్ ఉండేవారు. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో అనేక చిత్రాల్లో నటించి, తనదైన బాషతో డిఫరెంట్ ఎక్స్ ప్రెషన్స్ తో దాదాపు రెండు దశాబ్దాల పాటు కోవై సరళ అందరినీ మెప్పించింది. అయితే కారణాలు ఏవైనా ఆమె కొంతకాలంగా తెలుగు సినిమాలకు దూరమైంది. తెలుగు అని కాదు తమిళంలో కూడా అడపాదడపా సినిమాలు చేస్తోంది. అలా తెలుగులో డబ్ అయ్యి వచ్చిన సినిమాలను మాత్రమే తెలుగు వాళ్ళు చూసి ఆనందించాల్సిన వస్తుంది. అయితే తాజా సమాచారం ప్రకారం ఇప్పుడు కోవై సరళ ఓ తెలుగు వెబ్ సీరిస్ లో ఎంట్రీ ఇస్తోందట. యంగ్ హీరోయిన్ రీతూ వర్మ, శివ కందుకూరి జంటగా నటిస్తున్న వెబ్ సీరీస్ 'దేవిక అండ్ డానీ'. ఈ సిరీస్‌కు సంబంధించిన ఫస్ట్ లుక్ ఇటీవలే రిలీజ్ అయింది. రీతూవర్మ కు ఇదే మొదటి వెబ్ సీరిస్. 'శ్రీకారం' మూవీ ఫేమ్ బి. కిశోర్ ఈ వెబ్ సీరిస్ ను డైరెక్ట్ చేశాడు. అతనితోపాటు- ఇందులో సూర్య వశిష్ఠ, సుబ్బరాజు, మౌనికా రెడ్డి, సోనియా సింగ్, చాగంటి సుధాకర్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. జయ్ క్రిష్ దీనికి మ్యూజిక్ అందించాడు. త్వరలో ఈ వెబ్ సీరిస్ జియో హాట్ స్టార్ లో స్ట్రీమింగ్ కానుంది. మరి కోవై సరళ కామెడీ కోసం కళ్ళు కాయలు కాసేలా ఎదురుచూస్తున్న తెలుగువారికి ఆమె ఈ వెబ్ సీరిస్ తో ఎలాంటి వినోదాన్ని పండిస్తుందో చూడాలి.



## న్యూ బిగినింగ్స్ అంటూ అతడి ఫొటో షేర్ చేసిన సమంత.. అందరి మదిలో కొత్త ఆలోచనలు

టాలీవుడ్ స్టార్ హీరో సమంత కొన్ని సంవత్సరాల క్రితం నాగ చైతన్య నుండి విడిపోయిన సంగతి తెలిసిందే. ఎంతో అన్యోన్యంగా ఉన్న ఈ జంట ఎవరు ఊహించని విధంగా విడిపోయారు. విడాకుల తర్వాత నాగ చైతన్య రెండో పెళ్లి చేసుకున్నా సమంత మాత్రం సింగిల్‌గా ఉంటుంది. ఆ మధ్య మయోసైటిస్ బారిన పడ్డ సమంత సినిమాలకి కూడా బ్రేక్ ఇచ్చింది. ఇక ఇప్పుడు తిరిగి సినిమాలు చేస్తుంది. సమంత నిర్మాతగా కూడా యాక్టివ్ అవుతోంది. సమంత తన సొంత బ్యానర్ ట్రాలాల మూవింగ్ పిక్చర్స్ బ్యానర్ లో శుభం చిత్రం నిర్మించగా, ఈ చిత్రం మే 9న రిలీజ్ కి రెడీ అవుతోంది.గత కొద్ది రోజులుగా ఈ మూవీ ప్రమోషన్ కార్యక్రమాలలో యాక్టివ్‌గా ఉంటూ ఆసక్తికర విషయాలు పంచుకుంటుంది. రీసెంట్‌గా జరిగిన ప్రీ రిలీజ్ ఈవెంట్‌లోను సమంత పాల్గొంది. అయితే తాజాగా సమంత తన ఇన్‌స్టాలో కొన్ని ఆసక్తికర ఫొటోలు పంచుకుంది. దానికి కామెంట్‌గా చాలా పెద్దదారే దాటి కానీ ఈసారి బలంగా తయారయ్యాను.. ఇక కొత్త ప్రయాణం మొదలైంది.. అంటూ చివరిగా శుభం సినిమా రిలీజ్ డేట్ పెట్టి ఇన్స్టాగ్రామ్ లో పోస్ట్ షేర్ చేసింది . అయితే సమంత షేర్ చేసిన ఒక ఫొటోలో ఆమె దర్శకుడు రాజ్ తో కనిపించింది.. గత కొద్దిరోజులుగా వీరిద్దరూ త్వరలో పెళ్లి చేసుకుంటారు అన్న వార్తలు వస్తున్న నేపథ్యంలో సమంత అతనితో ఉన్న ఫొటోలు షేర్ చేయడం అందరిలో అనేక అనుమానాలు కలిగిస్తుంది.కొంతకాలంగా సమంత.. రాజ్ నిడిమోరుతో డేటింగ్ లో ఉన్నట్లు తెగ ప్రచారం నడుస్తుంది. కొన్ని సందర్భాల్లో వీరిద్దరూ జంటగా కూడా కనిపించారు. రాజ్ నిడిమోరు ఫ్యామిలీ మ్యాన్ సిరీస్ దర్శకుల్లో రాజ్ ఒకరు. ఫ్యామిలీ మ్యాన్ 2లో సమంత విలన్ గా నటించింది. అదే విధంగా రాజ్ తెరకెక్కించిన హనీ బనీ వెబ్ సిరీస్ లో కూడా నటించింది. ఆ సమయంలో వీరి మధ్య పరిచయం మొదలై అది ప్రేమగా మారిందని అంటున్నారు.